కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : ఆదివారం, 9 జూన్ 2024
సంపుటి: 14, సంచిక: 65, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ప్రమాణ స్వీకారం సమయంలో మార్పు


02

# నేల రాలిన... అక్షరం



**తెలుగు ప్రజల గుండె చప్పుడు రామోజీ కన్నుమూత**

### అస్వస్థతలో ఆస్పత్రిలో తుదిశ్వాస
### ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు
### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రముఖులు
### అధికార లాంఛనాలతో అంత్యక్రియలు



హైదరాబాద్,జూన్ 8(నిఘా న్యూస్): తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిరి పోయింది. మహోన్నత పత్రికా సామ్రాజ్యాన్ని ప్రజలకు అందించిన రామోజీరావు అనంత లోకాలు వెళ్లిపోయారు. శనివారం తెల్లావారు జామున రామోజీరావు అస్తమయం చెందారు. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్ గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. 1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో మిగతా2లో..

## రామోజీ మహత్తర దార్శనికుడు

**మీడియాను విప్లవాత్మకంగా మార్చిన యోధుడు**

**ఆయన మృతి పత్రికా రంగానికి తీరని లోటు**

**సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ**

**సంతాపం తెలియచేసిన రాజ్‌నాథ్, ఖర్గే,మమత తదితరులు**




న్యూఢిల్లీ,జూన్8(నిఘా న్యూస్): మీడియా దిగ్గజం రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మోదీ రామోజీరావుకు మిగతా2లో..

## తెలుగు ప్రజల జీవితాలను ప్రభావితం చేసిన అక్షర యోధుడు రామోజీ



తెలుగు ప్రజల జీవితాలను ప్రభావితం చేసిన అక్షర యోధుడు రామోజీ లేరన్న నిజం జీర్ణించుకోలేనిది. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వాలకు చేరవేయడంలో విజయ వంతంగా ఎదిగిన అక్షర శిల్పి రామోజీ, ప్రభుత్వాలను సైతం మార్చే గలిగేంతటి శక్తిమంతుడుగా మారడం ఆయన క్రమశిక్షణ నిజాయితీకి నిదర్శనం. ఉదయం లేవగానే దినపత్రికను చదివితే తప్ప దినచర్యను ప్రారంభించని లక్షలాదిమంది పాఠకులను సొంతం చేసుకోవడం ఆయన ఎదుగుదలకు నిదర్శనం. ఎవరెన్ని చెప్పినా, ఆయన దినపత్రికలో వార్త వచ్చిందంటే చాలు అధికారులు నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకుని తమ బాధ్యతలను నిర్వర్తించేలా, వేలాదిమంది జర్నలిస్టులకు మార్గ దర్శకుడైనారు. ఆయన చూపిన బాటలోనే నేటితరం పయనిస్తుందని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుని అన్యాయంపై అక్షర యుద్ధం కొనసాగుతుందని ఇవే ఆయనకు మీడియా రంగం అందజేసే నివాళులు.

-బాలేశం కడారి
సీనియర్ జర్నలిస్టు, నిఘా దినపత్రిక న్యూస్ ఎడిటర్

## రామోజీ మృతి పట్ల కెసిఆర్ దిగ్భ్రాంతి

**పత్రికా రంగంలో రామోజీ సేవలు అమోఘం**

**నివాళి అర్పించిన మాజీ సిఎం కెసిఆర్**

**భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన కెటిఆర్ తదితరులు**



హైదరాబాద్,జూన్8(నిఘా న్యూస్): ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు(87 మృతి పట్ల తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటు రామోజీ కుంటుంబ సభ్యులకు మిగతా2లో..

## మీడియా రంగంలో ఆయనది ప్రత్యేక శకం

**అసామాన్య విజేత అంటూ చంద్రబాబు నివాళి**



అమరావతి,జూన్8(నిఘా న్యూస్): ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయంపై తెదేపా అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో ఉన్న చంద్రబాబు నేరుగా ఫిల్మ్‌సిటీకి చేరుకుని భార్యతో కలసి రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని తామంతా భావించామని.. కానీ ఇలాంటి మిగతా2లో..

## బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు

**తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జనసేనాని**



అమరావతి,జూన్8(నిఘా న్యూస్): బహు ముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు లేరనే వార్త ఆవేదన కలిగించిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అక్షరానికి మిగతా2లో..

## రామోజీ మృతికి సినీ ప్రముఖుల దిగ్భ్రాంతి

**రాజమౌళి, కీరవాణి,రాజేంద్రప్రసాద్ తదితరుల నివాళి**

**నేడు చిత్ర పరిశ్రమ బంద్‌కు పిలుపు**

02



## రామోజీ ఓ ధృవతార



**రామోజీ వ్యక్తి కాదు..అనంతమైన శక్తి**

**స్వయంకృషితో పైకి వచ్చిన మహానుభావుడు**

**నివాళి అర్పించిన వెంకయ్య,**

**రామోజీకి నివాళి అర్పించి**

**దత్తాత్రేయ తదితరులు**

02

## రామోజీ మృతి తెలుగుజాతికే తీరని లోటు

**నివాళి అర్పించిన నటుడు చిరంజీవి**



హైదరాబాద్,జూన్8(నిఘా న్యూస్): రామోజీరావులో అందరూ గంభీరమైన వ్యక్తిని చూసుంటారని.. తాను మాత్రం చిన్న పిల్లాడిని చూశానని సినీ నటుడు చిరంజీవి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఆయన పార్థివదేహానికిమిగతా2లో..

## మీడియా రంగానికి రామోజీ ఎనలేని సేవలు

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జగన్, షర్మిల**

02



అమరావతి,జూన్8(నిఘా న్యూస్): రామోజీ రావు మృతి వార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఆపధర్మ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. తెలుగు విరీడియా రంగానికి రామోజీ రావు ఎనలేని సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని మిగతా2లో..

## రామోజీ మృతికి సిపిఎం సంతాపం

**నివాళి అర్పించిన ఏచూరి, రాఘవులు**



విజయవాడ,జూన్8(నిఘా న్యూస్): ఈనాడు సంస్థలు, ప్రముఖ వ్యాపారవేత్త రామోజీరావు మరణం బాధాకరమని సిపిఐ(యం) ప్రధాన కార్యదర్శి సీతా రాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు మిగతా2లో..

## రామోజీ మృతికి ఎపిలో రెండు రోజులు సంతాప దినాలు



అమరావతి,జూన్8(నిఘా న్యూస్): రామోజీరావు నివాళిగా 2 రోజుల పాటు ఏపీ ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకుఅధికారిక ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం జారీ చేసింది. ఈ నెల 9, 10 తేదీలను సంతాప దినాలుగా మిగతా2లో..

## ముస్తాబైన రాష్ట్రపతి భవన్

**నేడు మోడీ ప్రమాణ స్వీకారం**

**సాయంత్రం 7.15 గంటలకు ప్రమాణ కార్యక్రమం**

**ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం ఢిల్లీకి చేరుకుంటున్న విదేశీ ప్రముఖులు**



న్యూఢిల్లీ జూన్ 8(నిఘా న్యూస్): నరేంద్ర మోదీ మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రధానిగా ప్రమాణం చేస్తారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణం చేస్తారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని, మంత్రులతో ప్రమాణం చేయిస్తారు. మోదీ వరుసగా మూడోసారి ప్రమాణం చేయడం ద్వారా తొలిప్రధాని నెహ్రూ రికార్డును సమం చేయబోతున్నారు. ఇప్పటికేమిగతా2లో..


## ఢిల్లీలో రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ జూన్ 8 (నిఘా న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీతో భేటీ సీఎం రేవంత్ రెడ్డి అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం, పార్టీలో తాజా రాజకీయ పరిణామాలు ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఢిల్లీలో మిగతా2లో..

## ఛత్తీస్‌ఘడ్‌లో ఏడుగురు మావోయిస్టుల హతం

రాయపూర్ జూన్ 8(నిఘా న్యూస్): ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోమారు తుపాకుల మోతతో దద్దరిల్లింది. నారాయణ్ పూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని గోబెల్ అటవీ మిగతా2లో..



## ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ

**సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం**

**రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఆదరణ**

**సమావేశ వివరాలను వెల్లడించిన కెసి వేణుగోపాల్**



న్యూఢిల్లీ జూన్ 8 (నిఘా న్యూస్): కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీని ఆ పార్టీ లోక్ సభ పక్ష నేతగా బాధ్యతలు చేపట్టాలని సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తెలిపారు. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ అయ్యింది. సుమారు మూడు గంటల పాటు ఈ సమావేశం సాగింది. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి కేసీ వేణుగోపాల్ విరీడియాకు వెల్లడించారు. సిడబ్ల్యూసీ సమావేశంలో లోక్‌సభ ఎన్నికలపై, ఎన్నికల ఫలితాలపై చర్చించామన్నారు. సీబీఐ, ఈడీ సంస్థలతో కాంగ్రెస్ నేతలను బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. పార్లమెంట్ మిగతా2లో..

## మీడియా రంగంలో ఆయనది ప్రత్యేక శకం

(మొదటి పేజీ తరువాయి)

వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్ర వేసిన రామోజీరావు తెలుగు ప్రజల ఆస్తి అని.. ఆయన మరణం రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా తీరని లోటని చంద్రబాబు అన్నారు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అని పేర్కొన్నారు. ఈనాడు గ్రూపు సంస్థలు స్థాపించి వేల మందికి ఉపాధి కల్పించారన్నారు. వీరీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేకమైన శకం అని చంద్రబాబు కొనియాడారు. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి...ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం రామోజీరావు పనిచేశారని అన్నారు. వీరీడియా రంగంలో ఆయనొక శిఖరమని, ఆయన ఇక లేరు అనే విషయాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రామోజీరావుతో తన 4 దశాబ్దాల అనుబంధాన్ని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మంచిని మంచి, చెడును చెడు అని చెప్పే ఆయన తీరు.. తనను ఆయనకు ఎంతో దగ్గర చేసిందని అన్నారు. సమస్యలపై పోరాటంలో ఆయన తనకు ఒక స్ఫూర్తి అని కొనియాడారు. ప్రజలకు మంచి పాలసీలు అందించే విషయంలో తాను రామోజీ సూచనలు, సలహాలు తీసుకునేవాడినని గుర్తు చేసుకున్నారు. రామోజీ అస్తమయంపై ఆయన కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రబాబు ప్రార్థించారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక బాధ్యత ఉందని నిరూపించారన్నారు. అక్షరయోధుడు రామోజీ రావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానన్నారు. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారని తెలిశాక.. కోలుకొంటారని భావించానని పవన్ తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనంగా మారిందని పవన్ తెలిపారు. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారన్నారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారని పవన్ తెలిపారు. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాదని.. ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం రామోజీరావు దక్షతను తెలియచేసిందన్నారు. ప్రజా ఉద్యమాలకు రామోజీ వెన్నుదన్నుగా నిలిచారని పవన్ అన్నారు. పత్రికాధిపతిగానే కాకుండా సినీ నిర్మాతగా, స్టూడియో నిర్వాహకులుగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా విజయాలు సాధించారన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను వేదికగా చేశారన్నారు. వీరీడియా మొఘల్‌గా రామోజీరావు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు వెళ్ళడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయత సాధించారన్నారు. అక్షర యోధుడు రామోజీ రావు గారు అస్తమయం తెలుగు ప్రజలందరినీ కలచి వేస్తోందన్నారు. ఆయన స్ఫూర్తిని నవతరం పాత్రికేయులు అందిపుచ్చుకోవాలన్నారు. రామోజీరావు కుటుంబానికి తన తరఫున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతిని పవన్ తెలిపారు.

## రామోజీ ఓ ధృవతార

**హైదరాబాద్,జూన్8(నిఘా న్యూస్):** మీడియా దిగ్గజం రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసారు. రామోజీ ఫిలిం సిటీకి చేరుకుని భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. అఖండమైన తెలుగు జ్యోతి ఆరిపోయిందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఆయన రామోజీ ఫిలిం సిటీకి వెళ్లి రామోజీ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. రామోజీ రావు వ్యక్తి కాదని, శక్తివంతమైన వ్యవస్థ అని పేర్కొన్నారు. జీవితంలో స్వయంకృషితో కష్టపడి అనేక రంగాల్లో విజయం సాధించి మనకు దూరమయ్యారని తెలిపారు. ఓ ధృవతారగా వెలుగుతూ ఉంటారని... ఆయన చేతలు, రాతలు, చేపట్టిన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని భావిస్తున్నానని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. పత్రిక పెట్టిన నాటి నుంచి వారితో ఎంతో సన్నిహితంగా ఉండేవాడినని.. ఆయనతో వివిధ సందర్భాల్లో చర్చించటం వల్ల పరిపక్వత చెందానని తాను భావిస్తానని వెంకయ్య నాయుడు తెలిపారు. వారు పోరాట యోధులని.. జీవితంలో మరింత కాలం పోరాడతారని భావించానన్నారు. విజయం సాధించినప్పటికీ, ఇంత త్వరగా వారు పోరాటాన్ని ముగిస్తారని అనుకోలేదన్నారు. తన కుటుంబ సభ్యులను అభిమానించే వారని పేర్కొన్నారు. మా కుటుంబం తరుపున రామోజీరావు స్మృతికి నివాళులు అర్పిస్తున్నానన్నారు. వారి కుటుంబ సభ్యులందరికీ తన తరుపున, తన కుటుంబ సభ్యుల తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని రామోజీ తెలిపారు. ఈనాడు, ఉషాకిరణ్ సంస్థల అధిపతి రామోజీరావు అస్తమయం పట్ల భారత ప్రధాన మాజీ న్యాయమూర్తి , జస్టిస్ ఎన్వీ రమణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామోజీరావు ప్రజాస్వామ్య పరి రక్షణ కోసం, ప్రజల కోసం అలుపెరుగని యోధుడిలా పనిచేసిన పోరాట యోధుడని కొనియాడారు.నేడు ప్రజాస్వామ్య విజయాన్ని చూసి, ఆనందించి, స్వర్గస్తులయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఏడుగురు మావోయిస్టుల హతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలో శనివారం భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పక్కా సమాచారంతో కూబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు, మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో రెండు వర్గాలు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ ఎన్ కౌంటర్ లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతిచెందినవారు నారాయణ్ పుర్, దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లా వాసులుగా పోలీసులు అధికారులు గుర్తించారు. సంఘటనాస్థలం నుంచి భారీగా ఆయుధ సమాగ్రి, తుపాకులను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్ కౌంటర్ కొనసాగుతోందని నారాయణపూర్ పోలీస్ సూపరింటెండెంట్ ప్రభాత్ కుమార్ చెప్పారు. శుక్రవారం రాత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌లో నారాయణపూర్ డీఆర్‌జీకి చెందిన ముగ్గురు జవాన్లను గాయపడ్డారు. వారిని ఈస్ట్ బస్తర్ డివిజన్ పరిధిలోని గోబెల్ ప్రాంతం నుంచి విమానంలో ఆస్పత్రికి తరలించారు. మే 25న బీజాపూర్‌లోని జప్పెమార్క, కమ్‌కనార్ అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు నక్సలైట్లు హతమయ్యారు. అనంతరం, జూన్ 2న నారాయణపూర్ జిల్లాలోని దుర్మి గ్రామంలో నక్సలైట్లు మొబైల్ టవర్‌కు నిప్పు పెట్టారు.

# నేల రాలిన... అక్షరం

(మొదటి పేజీ తరువాయి)



చెరుకూరి వెంకట సుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటి నుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన ఈనాడు దిన పత్రికను ప్రారంభించి సంచ లనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖ పట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక , ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి వీరీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం వ్యక్తం చెబుతున్నారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించారని గుర్తుచేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

# రామోజీ మృతి పట్ల కెసిఆర్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా రామోజీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో రామోజీ సేవలతో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ కూడా రామోజీ మృతి పట్ల సోషల్ వీరీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. రామోజీ గారి మరణం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని ఆయన నిజమైన దార్శనికుడని అభివర్ణించారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఎన్నో అసమానతలు ఉన్నప్పటికీ గొప్ప విజయాన్ని ఎలా సాధించవచ్చో ఆయన జీవితం, ప్రయాణం చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ క్రమంలో తెలుగు వీరీడియా, వినోద ప్రపంచంలో ఆయన చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. గత దశాబ్దంలో నేను చాలాసార్లు సంభాషించే అవకాశాన్ని పొందానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో రామోజీ రావు పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు పత్రికా రంగంతో పాటు తెలుగు ప్రసార మాధ్యమాల్లో ఒక విప్లవాత్మకమైన మార్పుకు రామోజీ రావు బీజం వేశారు. ఈనాడు పత్రిక స్థాపించిన తర్వాత, ఈటీవీ ద్వారా ఎల్రక్టానిక్ వీరీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ప్రొఫెషనిలజంతో, విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీ రావు గుర్తుగా నిలిచిపోతారు. తెలుగు భాషాభివృద్ధి కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. దేశం, రాష్ట్రం బాగుండాలని కోరుకునేవారు. తెలుగు ప్రజలు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల గురించి గొప్పగా మాట్లాడేవారు. ఎన్నో సందర్భాల్లో ఇదే ఫిలిం సిటీలో వారిని కలుసుకునే అవకాశం తనకు లభించింది. మొబైల్ ఎన్‌సైక్లోపీడియా లాగా అన్ని విషయాలు చెప్పేవారు. రామోజీ మృతి తెలుగు పత్రికా రంగానికే కాకుండా ప్రపంచంలోని తెలుగు వారందరికీ తీరని లోటు అని పేర్కొన్నారు. యూనివర్సల్ స్టూడియో స్థాయిలో రామోజీ ఫిలిం సిటీని నిర్మించాలన్న విజన్ రామోజీ రావుకే ఉండే. ఆయన ఆలోచనలు, జ్ఞాపకాలు తప్పకుండా భవిష్యత్‌లో అందరికీ స్ఫూర్తిని ఇస్తాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఎప్పటికీ తెలుగు జాతి ఆయనను గుర్తు పెట్టుకుంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఢిల్లీలో రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

జరిగే సీడబ్ల్యూసీ సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ నేతలతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు. ఇదిలావుంటే పార్టీ మంచి ఫలితాలు సాధించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలను సిఎం రేవంత్ అభినందించారు. ఇదిలావుంటే తెలంగాణలో నామినేటేడె పోస్టుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై చర్చించనున్నట్లు సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్సి కూడా పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీ చంద్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు కూడా హాజరు అయ్యారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు అత్యంత సన్నిహితులకు అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరికీ సీట్లు ఇచ్చే అవకాశం లేదు. అలాంటి వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని గతంలో రేవంత్ రెడ్డి హావిరీ ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ అగ్రనాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే తదుపరి ప్రక్రియను పూర్తి చేసేందుకు రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.

# ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని చెప్పారు. కాంగ్రెస్ పని అయిపోయిందని చాలా మంది కామెంట్స్ చేశారని.. ఎగ్జిట్ పోల్స్‌పై పోరాటం చేశామని కేసీ వేణుగోపాల్ చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి ఎజెండాను పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించారని కేసీ విమర్శించారు. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన కృషిని సీడబ్ల్యూసీ సమావేశంలో అభినందించామన్నారు. ఓట్లేసిన ప్రజలకు కాంగ్రెస్ నేతలు అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అన్నీ అబద్దాలు చెప్పారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ఈ సమావేశంలో కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. రాహుల్ గాంధీ చేసిన రెండు యాత్రలు కాంగ్రెస్ గెలుపునకు కలిసి వచ్చాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమతో కలిసి వచ్చిన కూటమి నేతలకు సైతం కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో కాంగ్రెస్ ముందుంటుందని కేసీ వేణుగోపాల్ ఉద్ఘాటించారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుక్విందర్ సింగ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తదితర కీలక నేతలు పాల్గొన్నారు.

# ముస్తాబైన రాష్ట్రపతి భవన్

(మొదటి పేజీ తరువాయి)

2014, 2019ల్లో ఆయన రెండు పర్యాయాలు ప్రధానిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడంతో, ఎన్డీఏ ఎంపీలంతా కలిసి మోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. దాంతో ఆయన మూడోసారి పీఎంగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమయ్యారు.

సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ తన నాయకుడిగా ఎన్నుకున్న తర్వాత జూన్ 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని నరేంద్ర మోదీని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధికారికంగా కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే గెలుపుతో మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. 2014, 2019లో కాకుండా ఈ సారి మ్యాజిక్‌ఫిగర్(272)ని బీజేపీ స్వతహాగా సాధించలేక పోయింది. 240 సీట్ల వద్దే ఆగిపోయింది. దీంతో కూటమిలోని తెలుగుదేశం(టీడీపీ), జనతాదళ్ యునైటెడ్(జేడీయూ), శివసేన కీలకంగా మారాయి. మొత్తం 543 ఎంపీ సీట్లలో ఎన్డీయేకి ప్రస్తుతం 293 ఎంపీ బలం ఉంది. ఇదిలా ఉంటే మోడీ 3 సర్కార్‌లో మిత్రపక్షాలకు బెర్తులు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం. చంద్రబాబు నాయుడు టీడీపికి నాలుగు మంత్రిత్వ శాఖలు, నితీష్ కుమార్ జేడీయూకి 2 మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం దాదాపుగా ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జేడీయూ నుంచి ఇద్దరు సీనియర్ నేతలైన లాలన్ సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్ల పేర్లను ప్రతిపాదించింది. ప్రస్తుతం టీడీపికి 16, జేడీయూకి 12 సీట్లు ఉన్నాయి. ఇదిలావుంటే అనధికార సమాచారం మేరకు మోడీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా తదితరులు ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న తొలి వ్యక్తిగా నరేంద్రమోదీ గుర్తింపు పొందారు.

# రామోజీ మహత్తర దార్శనికుడు

(మొదటి పేజీ తరువాయి)

నివాళులు ప్రకటించారు. భారతీయ వీరీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సహకారం జర్నలిజం, సినిమా ప్రపంచంలో చెరగని ముద్ర వేసిందన్నారు. రామోజీ అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా వీరీడియా, వినోద ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు, కొత్త ప్రమాణాలు నెలకొల్పారని వెల్లడించారు. ఈ క్రమంలో రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ భారతీయ వీరీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని ప్రధాని మోదీ అభివర్ణించారు. దీంతోపాటు ఆయనతో మాట్లాడటం, ఆయన నుంచి ప్రయోజనం పొందే అవకాశాలు లభించడం నా అదృష్టమని మోదీ అన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాక అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చెప్పారు. ఆయన మృతి దిగ్భ్రాంతికి గురిచేసినట్లు తెలిపారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సంతాపం ప్రకటించారు. రామోజీరావు మృతితో దేశం ఓ వీరీడియా దిగ్గజాన్ని కోల్పోయిందన్నారు. 'రామోజీ మరణంతో వీరీడియా, వినోద రంగం ఓ టైటాన్‌ను కోల్పోయింది. రామోజీరావు ఓ వినూత్న వ్యాపారవేత్త. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్‌వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారు. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్రవేశారు. వీరీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. పద్మవిభూషణ్ అందుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి' అని రాష్ట్రపతి ముర్ము తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రామోజీరావు మృతి పట్ల భాజపా, కాంగ్రెస్ అగ్రనేతలు రాజ్‌నాథ్‌సింగ్, మల్లికార్జున ఖర్గే సంతాపం ప్రకటించారు. రామోజీరావు మరణం వీరీడియా, సినీ రంగానికి తీరని లోటని కేంద్ర రక్షణ శాఖ

మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వీరీడియా, చలనచిత్రాల రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. సినీ నిర్మాతగా, వీరీడియా సంస్థల అధినేతగా, విద్యావేత్తగా రామోజీరావు అనేక సేవలు అందించారని, ఆయన మరణం విచారకరమన్నారు. వీరీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దూరదృష్టి గల వ్యక్తి రామోజీరావు అని అన్నారు. సినిమా, పాత్రికేయ రంగానికి విశేష కృషి చేశారని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఖర్గే ప్రకటించారు.ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుమృతి పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంతాపం వ్యక్తం చేశారు. 'ఈనాడు గ్రూప్, ఈటీవీ నెట్‌వర్క్, ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకులు రామోజీరావు మరణవార్త దిగ్భ్రాంతికి గురిచేసింది.

## రామోజీ మృతికి సినీ ప్రముఖుల దిగ్భ్రాంతి



**హైదరాబాద్,జూన్8(నిఘా న్యూస్):** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు కన్నుమూసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్ సిటీకి తరలించారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు అక్కడికి తరలివెళ్లి వీరీడియా సంస్థ అధినేతకు నివాళులర్పిస్తున్నారు. రామోజీ రావు మరణ వార్త సినీ ఇండస్ట్రీని తీవ్రంగా కలచివేసింది. ఈ నేపథ్యంలో రామోజీ మృతి పట్ల సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరణానికి సంతాప సూచికంగా ఆదివారం చిత్ర పరిశ్రమకు బంద్ ప్రకటించారు. ఈ మేరకు చలనచిత్ర నిర్మాతల మండలి ప్రకటన విడుదల చేసింది. ఆదివారం అన్ని షూటింగ్‌లూ నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఇదిలావుంటే ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్‌సిటీకి తరలించారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. టాలీవుడ్ దర్శకధీరుడు ఎస్ఎస్ రామజౌళి, ఆయన భార్య రమా రాజమౌళి, కీరవాణి, రాజేంద్ర ప్రసాద్, ఏపీ మాజీ మంత్రి పరిటాల సునీత, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు, బ్యాడ్మింటన్ కోచ్ పులెల గోపీచంద్ తదితరులు రామోజీ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు.

## రామోజీ మృతి తెలుగుజాతికే తీరని లోటు

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించిన తర్వాత చిరంజీవి వీరీడియాతో మాట్లాడారు. రామోజీరావుకు పెన్నులు అంటే చాలా ఇష్టం. ప్రజారాజ్యం పార్టీ నడుపుతున్న సమయంలో ఆయనకు ఒక పెన్ను బహూకరించా. దాన్ని చూసి మురిసిపోయారు. ఆయన దగ్గరున్న పెన్నుల కలెక్షన్ నాకు చూపించారు. తన ఆలోచనలకు తగినట్లుగా వాటిని వినియోగిస్తూ అక్షర రూపంలో పెట్టేవారు. ఆశయాలను నెరవేర్చుకునేందుకు ఆయన చేసే ప్రయత్నం అంతా ఇంతా కాదు. రామోజీరావు మృతి ఆయన కుటుంబానికే కాదు.. తెలుగు జాతికి తీరని లోటు. ఒక మహావ్యక్తిని, శక్తిని కోల్పోయాం' అని చిరంజీవి అన్నారు.

## మీడియా రంగానికి రామోజీ ఎనలేని సేవలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రామోజీరావు మృతిపై ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంతాపం వ్యక్తం చేశారు. 'అక్షర యోధులు, వివిధ రంగాలలో అద్భుతమైన విజయాలు సాధించారు. భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచి విశిష్టమైన వ్యక్తిగా నిలిచారు. రామోజీ రావు మరణం అత్యంత విషాదకరం. రామోజీరావు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని' వైఎస్ షర్మిల సంతాపం తెలిపారు.మరోవైపు రామోజీరావు అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. సినీ పరిశ్రమ బాగుకోసం రామోజీ రావు తపించారు. రామోజీ మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు. రామోజీ మృతికి గౌరవసూచకంగా ఆదివారం తెలుగు చిత్ర పరిశ్రమ బంద్‌కు చలనచిత్ర నిర్మాతల మండలి పిలుపునిచ్చింది.

## రామోజీ మృతికి ఎపిలో రెండు రోజులు సంతాప దినాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటిస్తూ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు జాతీయ పతాకాన్ని సగం వరకూ అవనతం చేయాలని సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధికారికంగా ఏ వేడుకలు నిర్వహించ రాదని పేర్కొంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రామోజీ అంత్యక్రియలు ఆదివారం ఉదయం 9 నుంచి 10 గంటల మధ్యలో హైదరాబాద్ లోని ఫిలింసిటీలో జరుగనున్నట్లు సమాచారం. అయితే తెలంగాణ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో జరపనున్నది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఆదేశాలను సీఎస్ శాంతికుమారి జారీ చేశారు. ఫిలింసిటీకి పలువురు ప్రముఖులు వచ్చి సంతాపం ప్రకటిస్తున్నారు. రామోజీతో ఉన్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకుని కంటతడి పెట్టారు.

## రామోజీ మృతికి సిపిఎం సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. రామోజీరావు తెలుగు వీరీడియా రంగానికి నూతన ఒరవడి దిద్దారని, పత్రికా విలువలు నిలబెట్టడంలో ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. సుందరయ్య, రాజేశ్వరరావు లాంటి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుల్ని రామోజీరావు ఎంతో అభిమానించేవారని తెలియజేశారు. రామోజీరావు మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి లోటని పేర్కొన్నారు.

## ప్రమాణ స్వీకారం సమయంలో మార్పు

**అమరావతి జూన్ 8 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార సమయంలో మార్పులు చేశారు. ఈ నెల 12న ఉదయం 9.27 గంటలకు బాబు ప్రమాణం చేస్తారని ఏపీ సీఎంవో ట్వీట్ చేసింది. కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద ఈ వేడుక జరుగుతుందని తెలిపింది. తొలుత ఈ నెల 12న ఉ .11.27 గంటలకు ప్రమాణం చేస్తారని టీడీపీ తెలిపింది.

## రామోజీ మృతికి ఎడిటర్స్ గిల్డ్ సంతాపం

**న్యూఢిల్లీ,జూన్8(నిఘా న్యూస్):** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు (88) మృతికి ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. ఆయనో మార్గనిర్దేశకుడని కొనియాడింది. ఈమేరకు ప్రకటన విడుదల చేసింది. ఎడిటర్స్ గిల్డ్ మాజీ అధ్యక్షుడు రామోజీరావు మరణం విచారకరం. వీరీడియా మెఘల్‌గా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన రామోజీరావు ఎన్నో మార్గాల్లో మనందరికీ మార్గనిర్దేశకులు. నిజాన్ని నిర్భయంగా మాట్లాడే గొప్ప వ్యక్తి. ఆయనో ఐకాన్. వీరీడియా రంగానికి ఆయన చేసిన కృషి.. దేశవ్యాప్తంగా జర్నలిస్టులందరిలో నిరంతరం స్ఫూర్తి కలిగిస్తుందని ఎడిటర్స్ గిల్డ్ తమ ప్రకటనలో పేర్కొంది. 1987లో రామోజీరావు ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియాకు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. పత్రికాస్వేచ్ఛ అణచివేతకు అప్పటి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించడంలో కీలకపాత్ర పోషించారు.

## రామోజీ మృతి పత్రికా రంగానికి తీరని లోటు



**పెబ్బేరు, జూన్ 8 (నిఘా న్యూస్):** రామోజీ గ్రూప్ అధినేత రామోజీ రావు మరణం పత్రిక రంగానికి తీరని లోటని పెబ్బేరు మండలం రంగాపురం కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 50 సంవత్సరాలుగా పత్రికా రంగం ధ్వారా ప్రజలకు రామోజీ రావు ఎంతో సేవ చేశారని ఆయన కొనియాడారు. రామోజీ రావు మరణం పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా రంగం ద్వారా చేసిన సేవలు స్థిర స్థాయిగా నిలిచిపోతాయని ఆయన అన్నారు.ఒక భారతీయ వ్యాపారవేత్తగా, ఈనాడు గ్రూపు సంస్థల అధినేతగా ప్రపంచంలోనే గొప్ప పేరు సంపాదించుకున్న మహా మేధావి అని బి.రాంచంద్రారెడ్డి కొనియాడారు.

## పేద కుటుంబానికి నిత్యావసరాలు



**ముస్తాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ కు చెందిన కరికే నాంపల్లి ఇటీవల ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతునికి భార్య లక్ష్మి, కూతురు మౌనిక ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి దయనీయ స్థితిలో ఉందన్న విషయం తెలుసుకున్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీటి నర్సింలు తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం మృతుని కుటుంబానికి అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.. మానవత దృక్పథంతో నిరుపేద కుటుంబాలకు అండగా దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేద కుటుంబాలకు ప్రజలకు సేవ చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని పేర్కొన్నారు. మృతుని కుటుంబం దీటి నర్సింలుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సద్ది మధు, సారుగు రాకేష్, వివేక్ మచ్చ కొండయ్య, ముక్క నర్సింలు, సుంచు శంకర్, నల్ల బాలేల్లు, పల్లాటి రాజం,నాంపల్లి, మద్దికుంట రాజయ్య,శీల భాను తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపుగా సురేష్ శెట్టికి సన్మానం



**వనపర్తి, జూన్ 8 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాలోని ఆత్మకూరు పట్టణంలో శనివారం పూరి సురేష్ శెట్టిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు శేఖర్ మాట్లాడుతూ సురేష్ శెట్టి కరోనా కాలంలో ఆయన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా కరోనా పేషంట్ల దగ్గరికివెళ్లి మాస్కులు, అన్నదానం, శానిటైజర్లు ఉచితంగా అందజేశారనిచెప్పారు.కృష్ణపట్నంఆనందయ్యమందును, నిత్యవసర వస్తువులు, పలు సేవా కార్యక్రమాలను శ్రీవాసవి సేవాసమితి, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలు అందించారని, నిస్వార్థ సేవలకు గుర్తింపుగా తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ఇచ్చి ఆయనను ఘనంగా సత్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. పూరి సురేష్ శెట్టి నిత్యం ప్రజా సేవలో ఉండటం గర్వకారణమని వారు కొనియాడారు. పూరి సురేష్శెట్టివనపర్తిప్రెస్క్లబ్గౌరవసలహాదారులుగా సేవలందిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాగరాజు శేఖర్ శివరాజు, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ శెట్టి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న విజయం పట్ల కాంగ్రెస్ హర్షం



**నల్లకుంట, జూన్ 8 (నిఘా న్యూస్):** ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నల్లకుంట శంకర్ మట్ కూరగాయల మార్కెట్లో నాయకులు ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. కాంగ్రెస్ నాయకుడు హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిబి శ్యామ్ రావు, దేవి రెడ్డి విజితా రెడ్డి, కట్టెల సుభాష్, ఎడ్ల నరేందర్ రెడ్డి, రామ్మోహన్, కాంతారావు, సిహెచ్ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ సేవలు చిరస్మరణీయం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జూన్ 8 (నిఘా న్యూస్): ఈనాడు గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు ప్రజానీకానికి తీరనిలోటని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం రామోజీ ఫిలిం సిటీలో రామోజీరావు పార్థివ దేహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీ రావు లాంటి దార్శనికులు నూటికో కోటికో ఒకరు. మీడియా సామ్రాజ్యాధినేత, భారతీయ సినిమా దిగ్గజం, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని స్పష్టం చేశారు . ఆయన మన మధ్యన ఇక లేరు అనే వార్త చాలా బాధాకరమని, చిన్నప్పటి నుండి ఈటీవీ వార్తలు చూస్తూ, ఈనాడు పేపర్ చదువుతూ పెరిగిన జ్ఞాపకాలే గుర్తుకు వస్తున్నాయని అన్నారు. ఎన్నో వేల కుటుంబాలకి ఉపాది కల్పించిన దార్శనికుడు అక్షరం ఆయుధం అయితే ఎలా ఉంటదో చూపించిన లెజెండ్ అని ఆయన కొనియాడారు .ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సమాజ హితానికి రామోజీరావు చేసిన కృషికి పద్మ విభూషణ్ వరించిందని పేర్కొన్నారు. అనేక సంస్థలని స్థాపించి లక్షలాది మందికి ఉపాధి కల్పించిన మహోన్నతుడని ఎమ్మెల్యే వెల్లడించారు. పత్రికా రంగానికి సినిమా రంగానికి ఆయన చేసిన సేవలు ఎప్పుడూ గుర్తుండి పోతాయని అన్నారు.

### మొదట విడతలో ఇళ్లు..

# రెండో విడతలో ఇళ్ల స్థలాలు



### కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా

**కూసుమంచి, జూన్ 8 (నిఘా న్యూస్):** అర్హులైన పేదలందరికీ మొదటి విడతలో ఇళ్లు రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం భగత్ వీడు తండా మంగళి తండా, ఈశ్వర మదారం, రాజుపేట బజార్, రాజు పేట గోరిలపాడు తండా హిరామాన్ తండా పెరిక సింగారం, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ మల్లేపల్లి, గట్టు సింగారం గంగబండ తండా లింగారం తండా కోక్యా తండా లోక్యా తండా నేలపట్ల, అగ్రహారం, మునిగేపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఇన్ని సంవత్సరాల్లో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాం రెడ్డికి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తానన్ని హామీ ఇచ్చారు. గడిచిన పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రేషన్ కార్డు,ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు తన సొంత ఇల్లు కాబట్టి అక్కడి ప్రజలు ఇచ్చిన పదవితో వారందరి కోరికలు తీరుస్తానన్నారు.రాబోయే మూడు సంవత్సరాల్లోపే పాలేరులోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని తెలిపారు. ఉచిత కరెంటు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి వాటిలో పేదలకు ఇళ్ళు నిర్మాణం చేస్తామని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని పేర్కొన్నారు.

# పంచలోహ ఉత్సవ విగ్రహాల బహుకరణ


**గోకవరం, జూన్ 8 (నిఘా న్యూస్):** తిరుమలాయపాలెం గ్రామస్తులకు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు నిధులతో సమకూర్చిన వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మ పంచలోహ విగ్రహాలను శనివారం కంబాల శ్రీనివాసరావు తిరుమలాయపాలెం గ్రామంలో గ్రామస్తులకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల పాలెం గ్రామం నుంచి యండమూరి శ్రీనివాసరావు, దుర్గ ప్రసాద్, గ్రామస్తులు తన వద్దకు వచ్చి తిరుమలయపాలెం గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణానికి ఉత్సవ విగ్రహాలు కావాలని అడగడం జరిగిందన్నారు. వారి కోరిక మేరకు వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ పంచలోహ విగ్రహాలు చేయించి గ్రామస్తులకు విగ్రహాలను అందజేసే, ఆ గొప్ప అవకాశాన్ని వీరబ్రహ్మేంద్రస్వామి వారు తనకు కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ విగ్రహాలతో పాటు సిద్ధప్ప విగ్రహం కూడా ఉండాలని త్వరలోనే తయారు చేయించి అందజేస్తామన్నారు. విశ్వబ్రాహ్మణలు అందరూ ఒకే తాటిపై ఉండి,భక్తి భావలు కలిగి



ఉండాలన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డా.వల్లూరి జగన్నాధరావు శర్మ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో.. సీనియర్లకు ప్రాధాన్యత కల్పించాలి

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి శ్యామ్ రావు వినతి



**నల్లకుంట, జూన్ 8 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ను రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జిబి శ్యామ్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహ్మద్ అలీ షబ్బీర్ ను ఆయన శాలువాతో సత్కరించి వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత 40 ఏళ్లుగా చాలామంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తలుగా పని చేస్తున్నారని శ్యామ్ రావు తెలిపారు. సీనియర్లు పార్టీ జెండా మోస్తూ, పార్టీ ఆదేశాల మేరకు ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని వివరించారు. ఇందులో చాలా మందికి పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత లభించ లేదన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించనున్న పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో సీనియర్ నాయకులకు న్యాయం చేయాలని శ్యామ్ రావు మాజీ మంత్రి మహ్మద్ అలీ షబ్బీర్ కు విజ్ఞప్తి చేశారు.

# సముద్రం బాగుంటేనే.. సకల జీవరాశులు బాగుంటాయి

- కాకినాడ బీచ్ లో కాలుష్య కారకాల ఎత్తివేత
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జె.నరసింహ నాయక్






**కాకినాడ, జూన్ 8 (నిఘా న్యూస్):** ప్రపంచ సముద్ర దినోత్సవం సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, ఓషన్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో రామచంద్రాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేడియో అల 90.8 ఎఫ్.ఎం,మలిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కాకినాడ ఎన్.టి.ఆర్ బీచ్ పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జె.నరసింహ నాయక్ బీచ్ పరిశుభ్రత కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడుతూ సాగరం బాగుంటేనే సకల జీవరాశులు బాగుంటాయనే విషయాన్ని విస్మరించరాదని పిలుపు నిచ్చారు. ప్లాస్టిక్ తదితర వ్యర్థాలతో సముద్రాలను కలుషితం చేయడం వలన పర్యావరణ సమతుల్యతను సర్వనాశనం అవుతుందన్నారు. రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా శాఖ ఛైర్మన్ వై.డి.రామారావు మాట్లాడుతూ అవగాహనా రాహిత్యంతో సముద్రాలతో పాటు తీర ప్రాంతాలను కాలుష్య కారకాలుగా మార్చడం వలన విపత్తులను ఎదుర్కోవలసివస్తుందన్నారు. హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రీషన్ (హెన్) ప్రాజెక్ట్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎన్.మూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిక్షణ పట్ల అవగాహనకు యువతలో చైతన్యం రావాలని ఆకాంక్షించారు. ప్రముఖ డాక్టర్ కాద వెంకటరమణ మాట్లాడుతూ ప్రకృతిలో మనకు లభిస్తున్న ప్రాణవాయవు నూటికి 70 శాతం సముద్రాలలో జీవించే అల్గేల వలన మనకు లభిస్తుందని తెలిపారు. సముద్ర జలాలలో వ్యర్థాలను విడుదల చెయ్యడం వలన సముద్రంలో జీవించే జీవరాశులు అంతరించి పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రముఖ సామాజిక వేత్త వక్కలంక రామకృష్ణ మాట్లాడుతూ సముద్రంలో వ్యర్థాలు కలవకుండా జాగ్రత్త పడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఓషన్ సొసైటీ ఆఫ్ ఇండియా కాకినాడ చాప్టర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ సముద్రాల పరిరక్షణకు సమిష్టి కృషి అవసరమన్నారు. విశ్రాంత జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ డి.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మలిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎంవిఆర్ ఫణీంద్ర, రామచంద్రాపురం ప్రభుత్వ కళాశాల కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ శోభారాణి, కాకినాడ పిఆర్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎం.పాండురంగారావు, డాక్టర్ ఎం.కృష్ణారావు, జి.పావని సామాజిక కార్యకర్త అల్లూరి సురేంద్ర, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## సింహాచలంలో జగ్గంపేట ఎమ్మెల్యే పూజలు



**గోకవరం, జూన్ 8 (నిఘా న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కుటుంబం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి దర్శనం చేసుకున్నారు. శనివారం జ్యోతుల నెహ్రూ మణి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదా స్వీకరించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్ని అందించిన జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆ స్వామి వారి కృపా కటాక్షాలతో ఎప్పుడు సుభిక్షంగా ఉండాలని అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ ఐదు సంవత్సరాల చంద్రబాబు పరిపాలనలో సంక్షేమ అభివృద్ధితో ప్రజలు కష్టాలు తీరతాయని ఆయన అన్నారు. ఆయన వెంట తోట సర్వారాయుడు, జంపన సీతారామచంద్ర వర్మ, సింహాచలం రిటైర్డ్ పిఆర్ఓ తులా రామారావు, సుంకవిల్లి రాజు, పాఠంశెట్టి బాబ్జి, బోదిరెడ్ల సుబ్బారావు, కంచి కృష్ణార్జున, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో నేషనల్ మార్ట్ ఏడో స్టోర్ ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** నేషనల్ మార్ట్ 'ఇండియా కా హైపర్ మార్ట్' ఏడో నూతన స్టోర్ ను మెహిదీపట్నంలో లోక్సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ హాజరై ప్రారంభించారని నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వినియోగదారులకు నాణ్యత, చౌకగా ఉండే బ్రాండ్ ఉత్పత్తులను విక్రయించడం మాత్రమే కాదని, నిజమైన విలువ, సౌలభ్యాన్ని అందిస్తూ సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా మారాలని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. అందుబాటు ధరల్లో వివిధ రకాల ఉత్పత్తులతో ప్రజలకు సేవలందించాలన్న నేషనల్ మార్ట్ అంకితభావానికి అసదుద్దీన్ ఓవైసీ అభినందనలు తెలిపినట్లు వెల్లడించారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

### జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి



**హబ్సిగూడ, జూన్ 8 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ ఓయూ క్యాంప్-3 లో మైనార్టీ మహిళ మృతి చెందిన విషయం తెలుసుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంత్యక్రియల కోసం ఆయన ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలను ఆదుకునేందుకు మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, డివిజన్ జనరల్-సెక్రటరీ ధర్మేందర్ నాయక్ చింతల బాబు రావు, జావిద్,శంకర్ ధర్మా రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నగర్ లో కార్పొరేటర్ ప్రభుదాస్ పర్యటన



**మౌలాలి, జూన్ 8 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ కృష్ణనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, ఇతర స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి, జల మండలి శాఖకు సమన్వయం చేస్తూ, కాలనీల సమస్యల దృష్ట్యా పూర్తి సహకారం కాలనీవాసులకు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్లోని ప్రజలు తన దృష్టికి తీసుకు వస్తున్న సమస్యలను ఎప్పటి కప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా మక్తల్ మండలం ఉప్పర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంజప్ప రామోజీరావు అభిమాని విలేకర్లతో మాట్లాడుతూ రామోజీరావు ఇక లేరు అని విన్న సమాచారంతో కంటతడి పెట్టుకున్న అంజప్ప. ప్రతి భారతీయుడి గుండెల్లో చిరకాలం నిలిచిపోయిన రామోజీరావు. ఆయన మరణం భారతదేశానికి తీరని లోటు రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించారు.**

*-నారాయణపేట, జూన్ 8 (నిఘా న్యూస్):*

## జ్యోతుల నెహ్రూను కలిసిన గుండా శివ ప్రసాద్




**గోకవరం, జూన్ 8 (నిఘా న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా 52,775 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించిన జ్యోతుల నెహ్రూను యువగళం నేత మండల తెలుగు యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందంజలో ఉంటుందని శివప్రసాద్ అన్నారు.

## గోమాతకు పూజలు.. సామూహిక కుంకుమార్చన



**కర్నూలు, జూన్ 8 (న్యూస్ న్యూస్):** అహింసకు మించిన ధర్మం మరొకటి లేదని, సకల శాస్త్రాలు భూత దయ కలిగి ఉండాలని చెబుతున్నాయని, సమాజంలో అశాంతిని దూరం చేయాలంటే సకల జీవులలోని పరమాత్మను గుర్తించాలని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలం, 80 బన్నూరు గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోమాతకు పూజలు నిర్వహించి, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎ.వెంకట రమణా రెడ్డి, అర్చకులు మనోహర్, చరణ్ సాయి, బి.రవికుమార్, వి.నాగశేషయ్య, ఎన్.వెంకట రమణారెడ్డి, జి.పుల్లయ్య గౌడ్, శ్రీనివాసులు దర్గయ్య, వై.నీలకంఠమా చారి, మద్దమ్మ, సరస్వతమ్మ, వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీదేవమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలకు అండగా నేతలు

### గోకవరంలో వైసిపి కార్యకర్తల సమావేశం



**గోకవరం, జూన్ 8 (నిఘా న్యూస్):** గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పార్టీ రాంబాబు సీనియర్ నాయకులు దాసరి చినబాబు వర్శాల ప్రసాదు తదితరులు మాట్లాడుతూ ప్రజాతీర్పుని గౌరవిస్తూ బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ సమస్య వచ్చినా ఏ ఇబ్బంది కలిగిన ప్రజల తరపున పోరాటం చేస్తామని ముఖ్యంగా ఏ కార్యకర్తకు సమస్య వచ్చిన ఇబ్బంది వచ్చిన అర్ధరాత్రి ఫోన్ చేసిన నేను అందుబాటులో ఉంటానని ఎంపీపీ అధ్యక్షులు సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల ఆదివిష్ణు నరాల శెట్టి నరసయ్య మడికి మైనర్ బాబు తోలేటి ప్రసాద్ అచ్చుతాపురం సర్పంచ్ బత్తుల శ్రీను గాజులపాలెం సర్పంచ్ కమ్మిలచ్చి బాబు కృష్ణుని పాలెం సర్పంచ్ రైతు జోగేశ్వరరావు తంటికొండ సర్పంచ్ బదిరెడ్డి అప్పన్న దొర కామరాజుపేట ఎంపీటీసీ మద్దూరి రామకృష్ణ రంపైర్రంపాలెం ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు దంగేటి వెంకటరత్నం బత్తుల నానాజీ పార్టీ అప్పలరాజు సుమారు 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**లోకేశ్వరం, జూన్ 8 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల,బైంసా ఏఎస్పి కాంతిలాల్ పటేల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిసెప్షన్,టెక్నికల్ రూమ్ పరిసరాలను పరిశీలించారు. ఎస్ఐ రాజు కు పలు సూచనలు చేశారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పరచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.

## రామోజీ రావు లేని లోటు తీరనిది

### డా.రాజ్ నారాయణ ముదిరాజ్



**హైదరాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్):** పత్రికా రంగానికి రామోజీ రావు లేని లోటు తీరనిదని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సంతాపం వ్యక్తం చేశారు. ఈనాడు దినపత్రిక అధినేత, అక్షర వీరుడు రామోజీరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు జర్నలిజం రంగానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఇటు చలనచిత్ర, పత్రిక, వ్యాపార రంగంలో వేల మంది నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలిచ్చి వారి జీవితాలను ఒక బంగారు బాటగా వేసి ఆదుకుంటున్నారని అన్నారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అలుపెరుగని అక్షర యోధుడు రామోజీ




### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** సాధారణ వ్యక్తిగా జీవితాన్ని మొదలుపెట్టి అక్షర యోధుడిగా అలుపెరుగని యాత్ర చేసి చరిత్ర సృష్టించిన యోధుడు ఈనాడు గ్రూప్స్ చైర్మన్ రామోజీరావు.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగతులైన రామోజీరావుకు ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 70వ దశకంలో ఒక ఆదర్శంతో పత్రికను స్థాపించిన రామోజీరావు ఎన్ని విమర్శలు వచ్చినా ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని వీడకుండా పత్రికను ఆదర్శవంతంగా ముందుకు నడిపారని కొనియాడారు. కొందరు రాజకీయ నాయకులకు నచ్చిన నచ్చక పోయినా ఆయన తన పంథా వీడకుండా ముందుకు సాగరు అన్నారు. ఈనాడు తో పాటు ఈటీవీ గ్రూపుల సంస్థ చైర్మన్ గా, మార్గదర్శి, ప్రియా పచ్చళ్ళు వంటివి వెలుగులోకి తెచ్చిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని ప్రశంసించారు. అలాంటి పత్రిక దిగ్గజం కన్ను మూయడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. ఆ భగవంతుడు రామోజీ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఎక్కడ ఉన్న ఆయన ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నట్లు వివరించారు. నేతలు బాబర్ ఖాన్, పి. రఘు,చల్లా శ్రీకాంత్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, కస్తూరి రంగనాథ్,బాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రంగాన్ని మలుపు తిప్పిన రామోజీ

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి



**వనపర్తి, జూన్ 8 (నిఘా న్యూస్):** సినీ, మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రామోజీరావు మృతి పట్ల ఎమ్మెల్యే మెఘారెడ్డి శనివారం స్పందించారు. సినిమారంగంలో మీడియా రంగంలో అనూహ్యమైన మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోధుడు రామోజీరావు మరణం మీడియా రంగానికి, సినీ రంగానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. 1974లో ఈనాడు పేపర్ ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్రను వేశారని, తెలుగు భాషను కాపాడు కునేందుకు ప్రతి అక్షరం తెలుగులోనే రాయాలని సంకల్పించి, తెలుగు వెలుగు మాసపత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఉషా కిరణ్ మూవీస్ ను స్థాపించి ప్రపంచ గుర్తింపు పొందిన ఫిలిం సిటీని ఏర్పాటు చేసి తెలుగు చలనచిత్ర రంగంలో చెరిగిపోని ముద్ర వేశారని చెప్పారు. 1000 పదాల కన్నా ఒక దృశ్యం మిన్న అని భావించిన ఆయన 1995లో ఈటీవీని ప్రారంభించి 2003లో ఈటీవీ 2, 24 గంటల వార్త ప్రసారాలను ప్రజలకు అందించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రామ్మోజి రావు మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# గోవధ అక్రమ రవాణాపై కఠిన చర్యలు





### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట, జూన్ 8 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా గోవులను అక్రమంగా రవాణా చేసిన, వధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లా పోలీస్ అధికారులతో, పశు వైద్య అధికారులతో, వి హెచ్ పి నాయకులు పశువుల వధశాల కటికె వారితో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అడ్డుకొనుటకు తీసుకోవాల్సిన చర్యలు గురించి, అందులో ఉపయోగించే చట్టాలు, చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తదితర విషయాలపై పి పి టి ద్వారా అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో అక్రమంగా పశు వులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో గోవుల అక్రమ రవాణాను, అక్రమ వదను అరికట్టాలని ఎస్పీ తెలిపారు. కర్ణాటక నుండి గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా పరిధిలో రెండు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగింది. నారాయణపేటలో జలపూర్ చెక్ పోస్టు, కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెక్ పోస్ట్ దగ్గర పోలీసు, వెటర్నరీ అధికారులు, ఆర్టీవో స్టాఫ్ కలిసి పకడ్బందీగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి గోవుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. జిల్లాలోని పశువుల సంతలో కోస్గి, మద్దూర్ లో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రామోజీ మరణం తెలుగు జాతికి తీరని లోటు

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**కీసర, జూన్ 8 (నిఘా న్యూస్):** అక్షర యోధునికి అక్షర నివాళి తెలియజేస్తూ పత్రికా రంగంలోనే ఉన్నది ఉన్నట్లుగా ప్రజల పక్షాన నిలిచి జర్నలిజం రంగంలోనే రామోజీరావు చేసిన కృషికి ప్రపంచ దేశాలు గుర్తించిన రామోజీరావు తను అకాల మరణానికి చింతిస్తూ, శనివారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ రామోజీరావుకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించి అనేక రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరిన రామోజీరావు మరణం తీరని లోటు. స్వతగా వామపక్ష భావజాలం కలిగిన రామోజీరావు తన జీవితాంతం అత్యంత నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో బతికిన వ్యక్తి అన్నారు. తను తలపెట్టిన ఏ పనిలో అయినా సరే అత్యున్నత నాణ్యత ప్రమాణాలు, నైతిక విలువలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. అలాగే పత్రిక, సినిమా, టీవీ తదితర రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు జాతికి గర్వ కారణంగా నిలుస్తాయని తెలుగు వాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన రామోజీరావు చిరస్మరణీయులు. రామోజీరావు మరణం తీరని లోటని వారి కుటుంబానికి, రామోజీ సంస్థల ఉద్యోగులకు సానుభూతిని ప్రకటించారు.

# మంత్రి జూపల్లికి ఘన సన్మానం



**నాగార్జున సాగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ టూరిజం విజయ విహార్ రెస్టారెంట్ నిర్వాహకులు మిట్టపల్లి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. నాగార్జునసాగర్ పర్యాటకరంగా అభివృద్ధిలో భాగంగా సాగర్ సందర్శించిన పర్యాటక సాంస్కృతికశాఖమంత్రిజూపల్లికృష్ణారావు శనివారం నాగార్జునసాగర్ టూరిజంగెస్ట్హౌస్విజయవిహార్లోనిరెస్టారెంట్ను సందర్శించి పరిశీలించారు. రెస్టారెంట్లో పర్యాటకులకు అందుతున్న సౌకర్యాల గురించి, భోజనం నాణ్యత గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి విజయ విహార్ రెస్టారెంట్ సందర్శించిన సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ జీఎంలు ఉపేందర్ రెడ్డి, నాదన్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్ విజయ విహార్ రెస్టారెంట్ సిబ్బంది ఉన్నారు.

## తీన్మార్ గెలుపు చారిత్రాత్మకం



**వనపర్తి, జూన్ 8 (నిఘా న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న గెలుపు చరిత్రాత్మకమని తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా అధ్యక్షుడు, తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు దండే విజయ్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ లోని తీన్మార్ మల్లన్న కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం ఎమ్మెల్సీ గా గెలిచిన తీన్మార్ మల్లన్నను శాలువాతో సన్మానించడం జరిగిందని అన్నారు. అనంతరం విజయ్ యాదవ్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న నిత్యం ప్రజల సమస్యలే ఎజెండాగా కొట్లాడుతూ అనేక అక్రమ కేసులను ఎదుర్కొని జైలుకు సైతం వెళ్లాడని, ప్రజా నేతగా నేడు మల్లన్న విజయం సాధించడం మంచి పరిణామమని అన్నారు. తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి పట్టభద్రునికి ధన్యవాదాలు తెలుపు తున్నానని చెప్పారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు




**ఉప్పల్, జూన్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నటరాజ కూచిపూడి డాన్స్ అకాడమీ కుమారి సుప్రియ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఝుమ్ ఝుమ్ తనన, గంధము పూయరుగా, మధురాష్టకం, శ్యామలే మీనాక్షి, గరుడగమనా సరసము లాడెతేందుకు అన్నమాచార్య కీర్తన, మామవతు సరస్వతి, మూషిక వాహన, అయిగిరి నందిని మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించారు. మనస్వి, వసుంధర, హస,హైన్దవి, సహస్ర, ప్రణీత, చైత్ర , సాద్విక మొదలైన వారు ప్రదర్శించి ప్రదర్శించి మెప్పించారు.



మృగశిర కార్తె శనివారం నుంచి ప్రారంభం కావడంతో వైరా నియోజకవర్గ పరిధిలోనే పలు మండల కేంద్రాలలో చేపల మార్కెట్ల వద్ద సందడి నెలకొంది. ఇతర ప్రాంతాల నుండి పలువురు చేపలు తీసుకువచ్చి పట్టణ ప్రధాన కూడళ్ళలో అమ్ముతున్నారు. దీంతో మండల కేంద్రాలలో ప్రధానంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్లో చేపల విక్రయాల సందడి అధికంగా కనిపిస్తుంది. రోజువారి కంటే అతిక ధరలకు విక్రయిస్తున్నా పోటీపడి ప్రజలు కొనుగోలు చేశారు.

*-కారేపల్లి, జూన్ 8 (నిఘా న్యూస్):*

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఘన సన్మానం

### రైల్వే సలహా మండలి సభ్యులు చంద్రశేఖర్ గౌడ్



**షాద్ నగర్/నందిగామ, జూన్ 8 (నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్ కుంట నవీన్ రెడ్డి గెలుపుతో బిఆర్ఎస్ పార్టీకి కొత్త ఊపు అందుకుందని సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యులు చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. శనివారం నందిగామ మండలం మోదళ్ళగూడెం గ్రామం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వగృహంలో చంద్రశేఖర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గెలుపుతో పార్టీలో ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. కార్యకర్తలకు మనోధైర్యం పెంచిందని అన్నారు. పిలిస్తే పలికే నవీన్ రెడ్డి నియోజక వర్గంలో మంచి ఆదరణ ఉన్న వ్యక్తి అని అన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉత్తమ జర్నలిస్టులను అందించిన రామోజీరావు

### వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు



**వనపర్తి, జూన్ 8(నిఘా న్యూస్):** ఉత్తమ జర్నలిస్టులను అందించిన అక్షర యోధుడు రామోజీరావు అని, ఆయన మరణం సమాజానికి తీరని లోటని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రామోజీరావు మృతి తెలుగు పత్రికా, మీడియా, వ్యాపార రంగాలకు తీరని లోటని అన్నారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను, తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావుకు దక్కుతుందన్నారు. రామోజీరావు తెలుగువారి కీర్తిని దేశ స్థాయిలో చాటిన వ్యక్తిగా, రంగం ఏదైనా విలువలకు, విశ్వసనీయతకు పెద్దపీట వేసిన వ్యక్తి రామోజీరావు అన్నారు. పత్రికా నిర్వహణ ఒక సవాల్ అనుకునే పరిస్థితుల్లో ఐదు దశాబ్దాల పాటు ఈనాడు పత్రికను నెంబర్ వన్ స్థానంలో నడపడం, ఈటీవీ స్థాపనతో టీవీ మీడియా రంగానికి దశాదిశా చూపిన దార్శనికుడు రామోజీరావు అని ఆయన అన్నారు.

# రామోజీ వ్యక్తి కాదు ఓ వ్యవస్థ




### సిపిఐ నేత బాగం హేమంతరావు

**ఖమ్మం, జూన్ 8 (నిఘా న్యూస్):** రామొజీరావు అంటే ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థ అని తన అపారత్మమైన ప్రతిభతో అత్యున్న శిఖరాలకు చేరుకున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. శనివారం మరణించిన చెరుకూరి రామోజీ రావు సంతాపసభ స్థానిక గిరిప్రసాద్ భవన్ లో నిర్వహించారు. రామోజీ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనూ ఆ తరువాత కూడా రామోజీ రావు వామపక్ష వాదిగా ఉన్నారని,మీడియా అధినేతగా వామపక్ష ఉద్యమానికి దండుగా నిలిచారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ప్రణాళికను అధ్యయనం చేసినవారిలో రామోజీరావు ఒకరని హేమంతరావు తెలిపారు. ఈనాడు పత్రికను స్థాపించిన కొన్ని నాళ్ళల్లో గజ్జెల మల్లారెడ్డి సంపాదకునిగా నియమించారని ఆయన గుర్తు చేశారు. ఈనాడు,ఈటీవి ద్వారా సమాజంలోని రుగ్మతలను పాలదోలేందుకు రామోజీరావు ప్రయత్నించారని సారా వ్యతిరేక ఉద్యమం ఇందుకు ఉదాహరణగా హేమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లాతో ఆయనకు అనుబంధం ఉన్నదని ఖమ్మంలో పురుగుమందుల వ్యాపారం చేశారని, రైతులు, రైతాంగ సమస్యలపట్ల అవగాహన కలిగి అన్నదాత పుస్తకాన్ని తన సంపాదకీయంలో ప్రచురించారన్నారు. ఆయన మరణం యావత్ తెలుగు జాతికి పూడ్చలేని నష్టమని ఒక తరం విజయప్రస్థానం రామోజీతో ముగిసిందని హేమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జింతేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి,తాటి వెంకటేశ్వరరావు,సి. హెచ్. సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గాదె లక్ష్మినారాయణ చెరుకుపల్లి భాస్కర్. పి.మోహన్ రావు,మేకల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కారేపల్లి, జూన్ 8 (నిఘా న్యూస్):** విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలల నిర్వహకులు నాణ్యమైన విద్య బోధన చేయాలని అందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. శనివారం కారేపల్లి మండల కేంద్రంలోని జడల కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటుచేసిన కె.వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన విద్యను బోధించి ప్రజల మన్నులను పొందాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కోటేశ్వరరావు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు

### రామోజీరావుకు ఎమ్మెల్యే మాధవరం శ్రద్ధాంజలి



**కూకట్ పల్లి, జూన్ 8 (నిఘా న్యూస్):** అక్షర యోధుడి మరణం కలచి వేస్తున్నదని కూకట్ పల్లి నియోజ కవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మీడియా దిగ్గజం రామోజీరావు పార్థివ దేహానికి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సినీ, మీడియా రంగంలో ఎంతోమందికి ఆయన ఆదర్శం అని అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామోజీ రావు కఠోర సాధనతో ఎన్నో అద్భుతాలు సృష్టించారని అని అన్నారు. ఆయన లేని లోటు సమాజానికి తీరనిది అని పేర్కొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకలు

### హాజరైన అంబర్పేట కార్పొరేటర్ ఈ.విజయ్ కుమార్




**అంబర్ పేట్, జూన్ 8 (నిఘా న్యూస్):** అంబర్ పేట ప్రేమ్ నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం 11 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ నిర్వహకుల ఆహ్వానం మేరకు అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఉత్సవాలను మూడు రోజులు అంగరంగ వైభవంగ నిర్వహిస్తున్నటువంటి ఆలయ నిర్వహకులకు అభినందించారు. అంబర్ పేట డివిజన్ ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎడ్ల సులోచన, ఎడ్ల అనిల్ కుమార్, ఎడ్ల రాకేష్ కుమార్, నాయకులు తిరుపతి గుప్తా,సంతోష్ చారి,భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత యోగ శిక్షణ

**రామంతపూర్, జూన్ 8 (నిఘా న్యూస్):** ఈనెల 21 వ తేది న జరుగబోయే 10 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ను పురస్కరించుకొని ప్రజలలో యోగ, ఆరోగ్యం, ఆహారపు నియమాలు, చక్కని జీవన శైలి మరియు తదితర విషయాల మీద అవగాహన కలిగించేందుకు రామాంతపూర్ లోని బాల భారతి పాఠశాల ప్రాంగణం నందు జూన్ 10 వ తేది నుండి 22 వ తేది వరకు ఉచిత యోగ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ యోగ నిపుణులు తెరపిస్ట్ డాక్టర్ దొడ్ల సత్యా రెడ్డి తెలిపినారు. ఈ క్లాసులు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ లో మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, థైరాయిడ్, మహిళల రుతుక్రమ సమస్యలు, మైగ్రేన్, శ్వాస కోశ సమస్యలు, నిద్ర లేమి, హృదయ, మోకాలు నొప్పి, మానసిక వత్తిడి, తదితర సమస్యలు నివారించు కొ వచ్చును. వివరాల కోసం 9246173775 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు

## అక్షర యోధుడు రామోజీ మరణం తీరని లోటు

### హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన



**రామంతపూర్, జూన్ 8 (నిఘా న్యూస్):** రామంతపూర్ ప్రధాన రహదారిలోని శివాజీ విగ్రహం వద్ద ఈనాడు గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత రామోజీరావు మృతికి సంతాపంగా శ్రద్ధాంజలి ఘటించారు. హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్షర యోధుడైన రామోజీరావు మరణించడం జర్నలిజానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబం సభ్యులకూ ప్రగాఢ సానుభూతి ను తెలియజేశారు. కార్యక్రమంలో భాజపా మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతరావు, భాజపా నాయకుడు గడ్డం సాయి కిరణ్, హబ్సిగూడ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లా చారి, చింతకింది ప్రవీణ్, జిల్లా శ్రీనివాస్, సోమ శ్రీనివాస్,బానోత్ రమేష్ నాయక్, అల్కాపురి సురేష్, తుమ్మల రవి, అంజయ్య పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీకి జీలుగుమిల్లి పాత్రికేయుల సంతాపం



**జీలుగుమిల్లి, జూన్ 8 (నిఘా న్యూస్):** ఈనాడు గ్రూపుల సంవత్సర రామోజీరావు మరణం తీరని లోటు ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ జీలుగుమిల్లి పాత్రికేయులు ఆధ్వర్యంలో సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కోలా రాము మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి అక్షర జ్యోతి, తెలుగు వారు గర్వించదగ్గ వ్యక్తి, తెలుగు జాతి ఖ్యాతి గడించిన అక్షర యోధుడు, స్ఫూర్తి ప్రదాత, ఆయన జీవితం విలువలు కూడిన అంకితభావం, నిబద్ధత గల గొప్ప వ్యక్తి, అన్ని రంగాలలో విజయపథంలో దూసుకు పోయిన గొప్ప మార్గదర్శకులు. పత్రికారంగం ఒక వ్యాపారంగా చూడకుండా సామాజికంగా ఆలోచించి ప్రజలకు అండగా ఉంటూ చైతన్యపరిచి, ప్రజా సమస్యలపై ఆయన కలంతో గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు ప్రజాభివృద్ధికి వారిలో స్ఫూర్తి తీసుకువచ్చిన గొప్ప సంఘసంస్కర్త. సామాన్యులకు అర్థమయ్యే రీతిలో పత్రికారంగంలో కొత్త వరవడిని తీసుకొచ్చిన గొప్ప జ్ఞాని. ప్రకృతి పరంగా విపత్తుల వచ్చినప్పుడు ప్రజలకు అండగా ఉంటూ వాళ్లకు స్కూల్స్, ఇల్లు కట్టించిన గొప్ప సేవకుడు. తన సంస్థ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించిన మంచి మనిషి. ఈనాడు గ్రూపుల సంస్థల అధినేత రామోజీరావు మరణం తీరని లోటు, ఆత్మ శాంతించాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఊడ కృష్ణ ప్రసాద్, బొంతు రామారావు, క్రొవ్విడి నాగేంద్రప్రసాద్, సిరి శెట్టి రాఘవులు, కడిమి సాయి, కూరాకుల ఆంజనేయులు భట్టు సందీప్, ధారా మనోజ్, రవి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కోర్టుకు 30 బెంచీలు బహుకరణ

### విశాఖ చారిటబుల్ ట్రస్ట్ విరాళం



**ధర్మపురి, జూన్ 8 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు కోర్టుకు హాజరయ్యే కక్షిదార్ల సౌకర్యం కోసం నేడు విశాఖ ట్రస్ట్ తరఫున 30 బెంచీలు కోర్టుకు బహుకరించడం జరిగింది. విశాఖ ట్రస్ట్ ధర్మారం మండల కో ఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ,సభ్యులు ఎండీ హాఫీజ్ నేడు నంది మేడారం కోర్టు వద్ద బార్ అసోసియేషన్ సభ్యులకు బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నార అశోక్ రెడ్డి మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షిధార్ల సౌకర్యం కోసం బార్ అసోసియేషన్ తరఫున 15 రోజుల క్రితం విశాఖ ట్రస్ట్ చైర్మన్,చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి నేడు వారి ప్రతినిధుల ద్వారా 30 బెంచీలు బహుకరించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విశాఖ ట్రస్ట్ ధర్మారం మండల కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి విశాఖ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకి ఇంకా ఎలాంటి సదుపాయాలు కావాలన్న ఎమ్మెల్యే వివేక్ దృష్టికి తీసుకువెళ్ళి సమకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు గడ్డం లింగారెడ్డి,ఈదుల ప్రదీప్ రెడ్డి, ఎంపెల్లి ప్రవీణ్, విశాఖ ట్రస్ట్ సభ్యులు ఎండీ హాఫీజ్ పాల్గొన్నారు.

# అక్షరాన్ని ఆయుధంగా మలచిన రామోజీ

### షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వెంకట రావు



**షాద్ నగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** రామోజీ రావు అకాల మరణం సందర్భంగా ఎంపీ శేషయ్య నగర్ లో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమ్మ సేవా సమితి అధ్యక్షుడు పాతూరి వెంకట రావు మాట్లాడుతూ ఈనాడు అనగానే గుర్తుకొచ్చే పేరు రామోజీ రావు లేదు అనే నిజం జీర్ణించుకోలేక పోతున్నాము. అక్షరాన్ని ఆయుధంగా మలచి సమాజానికి మేలు చేసినవాడు, రామోజీ ఫిలింసంస్థ, ఈ టీవీలు, ప్రియ పచ్చళ్ళు, మార్గదర్శి, సోలార్ పవర్, విండ్ పవర్ మొదలగు వివిధ సంస్థల అధినేత, నిర్మాత, ఎంతో మందికి జీవనోపాధి కల్పించిన వ్యక్తి చెరుకూరి రామోజీ రావు అని అన్నారు. ఆయన హఠాన్మరణం జీర్ణించుకోలేని నిజం. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని సర్వేశ్వరున్ని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి అడ్వైజర్ గుదే వసంత రావు, కార్యదర్శి మలినేని సాంబశివ రావు, సభ్యులు పాతూరి సత్యనారాయణ, మలినేని శ్రీనివాస రావు, బండారు పల్లి నాగేశ్వర్ రావు, మాక్కపాటి మల్లేశ్వర రావు, శివ మోహన్ రావు, కిలారు సాంబయ్య, సుబ్బారావు, జామకాయల శ్రీను, కుకుట్ల సత్యనారాయణ, గుదే మనీష్, నువ్వుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు రామ్ చారిటబుల్ ట్రస్ట్ పెన్షన్ల పంపిణీ



**అల్వాల్, జూన్ 8 (నిఘా న్యూస్):** వీవీఆర్ గ్రూప్, రామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తమ స్వంత డబ్బుతో ముందుగా ఎంపిక చేసిన పలువురు సీనియర్ సిటిజన్స్, అంగ వికలాం గులకు, వితంతువులకు పెన్షన్లు పంపిణీ చేశారు. శనివారం అల్వాల్ సర్కిల్ 133 మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని కొత్త బస్తీలో గల భూలక్ష్మి దేవా లయం వద్ద శనివారం 22 మందికి పెన్షన్ పంపిణీ చేశారు. ప్రతి నెల ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున ఆరు నెలలు ఇస్తామని, ఇప్పటివరకు 130 మందికి ఇచ్చామని నిర్వాహకులు తెలిపారు. సీనియర్ సిటిజన్స్, వికలాంగులకు, వితంతువులను ఎంపిక చేసి ఉడుతా భక్తిగా పేదలకు తమ వంతు సహాయం అంద చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, నాయకులు చంద్రశేఖర్, ఎస్కేఅప్సర్ నిర్వాహకులు వెన్నమనేని వెంకటేశ్వర రావు, రజిత మైనంపల్లి, అంజలి యాదవ్, అనన్య మైనంపల్లి, శకుంతల నాయుడు, బొబ్బిలి సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, సంపత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఎమ్మెల్యే పర్యటన



**కారేపల్లి, జూన్ 8 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం విచ్చేసిన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కు నాయకులు కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయనకు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన కార్యకర్తల అండ ఉందని పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలన్నారు.

## కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా రమేష్ నియామకం



**నల్లకుంట, జూన్ 8(నిఘా న్యూస్):** రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లకుంట టిఆర్ టి క్వార్టర్స్ కు చెందిన వన్నాడి రమేష్ కురుమ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముత్త సంపత్ కురుమ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వన్నాడి రమేష్ కురుమ మాట్లాడుతూ రాష్ట్రంలో కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తానన్నారు. తనపై నమ్మకంతో కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ముత్త సంపత్ కురుమకు, సంఘం సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రామోజీకి వంశీకృష్ణ నివాళి



**విశాఖపట్నం, జూన్ 8 (నిఘా న్యూస్):** పత్రికా రంగంలో రారాజు ఈనాడు అధిపతి రామోజీరావు అని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆయన కార్యాలయంలో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు సంతాప సభను శనివారం నిర్వహించారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా ఉంటూ గడిచిన 50 ఏళ్లుగా పత్రికా మీడియా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న రామోజీరావుమరణంతీవ్రదిగ్భ్రాంతిని కలిగించిందన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావ్ పటేల్



**లోకేశ్వరం, జూన్ 8 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన లోకేశ్వరం గ్రామానికి చెందిన రాజశేఖర్ తండ్రి కొందపురం భూమన్న మాజీ సర్పంచ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావ్ పటేల్ శనివారం గ్రామానికి చేరుకొని వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు మండల బీజేపీ నాయకులు ఉన్నారు.

## అక్షర యోధుడికి ఘన నివాళులు

### టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్



**వలిగొండ, జూన్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో అక్షరయోధుడు, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మ విభూషణ్ గ్రహీత,చెరుకూరి రామోజీరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా తెలుగు జాతికి వెలుగులు నింపిన, పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టించి, ఈనాడు గ్రూప్ సంస్థల స్థాపించి ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి కల్పించారని, మరియు పత్రిక మీడియా రంగానికి ఆయన మృతి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బండ బస్తీలో కార్పొరేటర్ శాంతి పర్యటన



**అల్వాల్, జూన్ 8 (నిఘా న్యూస్):** అల్వాల్ డివిజన్ పరిధిలోని బండ బస్తీలో శనివారం కార్పొరేటర్ శాంతిరెడ్డి స్థానికులు అరుణ్, పద్మారావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలువలు,నీరు, రోడ్లు, వీధి దీపాలు, వాటర్ ట్యాంక్ల తొలగింపు తదితర సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాట్లాడు తూ..ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయ మన్నారు. స్థానికులు తన దృష్టికి తీసు కుని వచ్చిన సమస్యలను త్వరితగతి న పరిష్కారం చేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చా రు.

## రామోజీరావుకు ప్రముఖుల నివాళులు



అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 8 (నిఘా న్యూస్): ఈనాడు గ్రూప్ సంస్థల అధిపతి రామోజీరావు మరణ వార్త తెలుసుకుని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్, రాష్ట్ర రవాణ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి దానం నాగేందర్ ఎంఎల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శనివారం రామోజీఫిల్మ్ సిటీలో ఉన్న రామోజీరావు పార్థీవదేహాన్ని సందర్శించి ఆయన భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

## సిబిఐటీ కళాశాలలో మహిళా ప్రొఫెసర్‌కు వేధింపులు

- ఐక్యూఏఆర్ డైరెక్టర్ల వేధింపులు
- తాళలేక ఆందోళనకు దిగిన సిబ్బంది
- వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్



గండిపేట, జూన్ 8 (నిఘా న్యూస్): మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న ప్రొఫెసర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం గండిపేట సిబిఐటి కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బంది ఆందోళన నిర్వహించారు. కళాశాలలో మహిళా ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఓ మహిళ పట్ల ఐక్యూఏఆర్ డైరెక్టర్లు సుశాంత్ బాబు, త్రివిక్రమ్‌రావులు కొంత కాలంగా శారీరంగా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. పలుమార్లు బాధితురాలు హెచ్చరించిన వారి తీరులో ఎలాంటి మార్పు రాలేదని పైగా వేధింపులు మరింత ఎక్కువైయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయమై ప్రిన్సిపల్ నరసింహ దష్టికి తీసుకువెళ్లగా ఆయన ఇలాంటి ఘటనలు సర్వసాధారణం అంటూ తేలికగా కొట్టిపారేశారు. దీంతో ఆగ్రహానికి గురైన బోధన,బోధనేతర సిబ్బంది శనివారం ప్రిన్సిపల్ ఛాంబర్ ముందు ఆందోళనకు దిగారు.బైటాయించి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.సదరు మహిళలకు న్యాయం జరిగేంత వరకు తమ ఆందోళన కోనసాగిస్తామని తెలిపారు. ప్రిన్సిపల్ ఛాంబర్ ముందు బైటాయించి పడుకున్న బోధనేతర యూనియన్ అధ్యక్షులు సంజీవ్‌పై నుంచి ప్రిన్సిపల్ దాటుకుంటూ బయటకు వెళ్లిపోయాడు. చదువు చెప్పాల్సిన వారే ప్రేమ పాఠాలు చెబుతున్నారని ఇలాంటి దుస్థితి మరెక్కడ రాకూడదని ఆయన అన్నారు. అకాడామీ డైరెక్టర్లు సుశాంత్ బాబు, త్రివిక్రమ్‌రావుతో పాటు ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ షాగుప్తా పర్వీన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత 23 సంవత్సరాలుగా ఇక్కడే పాఠాలు చెబుతున్న మహిళా ప్రొఫెసర్‌ను ఇంత వేధింపులకు గురి చేయడం దారుణమన్నారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

### కాలనీల బాట పట్టిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి





పీర్జాదిగూడ, జూన్ 8 (నిఘా న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్లో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ బచ్చరాజు కలిసి మల్లికార్జున నగర్, రాఘవేంద్ర కాలనీలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. నగరంలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషిచేస్తూ, ఆదర్శంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కాలనీల్లో నెలకొన్న సిసిరోడ్డు నిర్మాణం, మంచి నీటి సరఫరా కొరకు పాత పైప్ లైన్ ఉండటంవల్ల తరచూ లీకులతో నీటి వృధా, సరిపడా నీరు అందడం లేదని కాలనీ వాసులు తెలపడంతో నూతన పైప్ లైన్ నిర్మాణం కొరకు జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేయడంతో పాటు భవిష్యత్ అవసరాల దృశ్యా గతంలో ఉన్న 40 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్, రిజర్వాయర్లకు అదనంగా మరో 90 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు నిర్మాణం చేయడం జరిగిందని వీటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో నగర ప్రజలకు మంచి నీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ స్తంబాలు పక్కకు ఒరగడంతో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో వాటికి తక్షణమే సరిచేయాలనీ అధికారులకు సూచించారు. సమస్యలు తెలుసుకోవడం, ప్రజల బాధలు వింటూ, తక్షణ పరిష్కార చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొడే పోచయ్య, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్,ఏనుగు మనోరంజన్ రెడ్డి,చిర్ర సంతోష్, సత్యం,సంజీవ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఢీలా పడ్డ బిఆర్ఎస్.. మరింత పడిపోయిన ఓటింగ్ శాతం






ఖమ్మం టౌన్, జూన్ 8 (నిఘా న్యూస్): జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి భారీనా నష్టం కలిగింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో ఉన్నాయి.అయితే ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో ఖమ్మం సిట్టింగ్ సీటును కోల్పోయింది. రికార్డు మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించగా బీఆర్ఎస్ కోటకు బీటలు పడడంతో ఆ పార్టీ ఓటు బ్యాంక్ చెల్లా చెదురై కాంగ్రెస్, బీజేపీ క్రాస్ అయ్యాయి. జిల్లాలో పార్టీ పరిస్థితి చూసి బీఆర్ఎస్ కేడర్ నైరాశ్యంలో మునిగిపోయారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా మరోసారి కాంగ్రెస్ కంచుకోట అని నిరూపించింది.లోక్ సభ ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి ఘన విజయం సాధించారు. అయితే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దారుణంగా దెబ్బతింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ తారుమారు అయ్యింది. కేవలం ఆరు నెలల్లోనే ఆ పార్టీ గ్రాఫ్ పడిపోయింది.ఖమ్మం నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 86,635 ఓట్లు రాగా ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో 38,889 ఓట్లు మాత్రమే వచ్చాయి.సగానికి పైగా ఓటు బ్యాంక్ పడిపోయింది.ఇక్కడ బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ భారీగా బీజేపీకి క్రాస్ అయ్యింది.పాలేరు నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో 71710ఓట్లు,ఎంపీ ఎన్నికల్లో 58,388 ఓట్లు బిఆర్ఎస్ వచ్చాయి.ఇక మధిర అసెంబ్లీ పరిధిలో 73,518, ఎంపీ ఎన్నికల్లో 50617 ఓట్లు వచ్చాయి. వైరా, సత్తుపల్లి, అశ్వరావుపేట, కొత్తగూడెం ఇలా ఏడు నియోజక వర్గాల్లోనూ బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ పడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత బీఆర్ఎస్ మరింత చతికిల పడింది. బీఆర్ఎస్ నేతలు బలం చాటుకునేందుకు ప్రయత్నం చేసినా ఫలితం లభించలేదు. కాంగ్రెస్‌కి భారీ మెజార్టీ రావడానికి ప్రధాన కారణం లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ పడి పోవడంతో పాటు బీఆర్ఎస్ ఓటు బ్యాంకును బీజేపీ క్రాస్ చేసింది. ఇక లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి 2,99,082 ఓట్లు రాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో 4,67,639 ఓట్లు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ 1,68,557 ఓట్లు కోల్పోయింది. ఇందులో లక్షకు పైగా ఓట్లు బీజేపీకి క్రాస్ అయ్యాయి.ఇదిలా ఉంటే ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవలం భద్రాచలంలో మాత్రమే గెలిచింది. మిగతా 8 స్థానాల్లో కాంగ్రెస్, పొత్తులో సీపీఐ ఒకటి విజయం సాధించారు. అయితే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఆ తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.దీంతో ఇప్పుడు ఖమ్మంలో మొత్తం 10 స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోనే ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం నుంచి తేరుకోక ముందే లోక్ సభ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. దీంతో జిల్లాలో బీఆర్ఎస్ పరిస్థితి ఏంటనే చర్చ నడుస్తోంది. ఇక కేడర్ పూర్తి నైరాశ్యంలో మునిగి పోయింది.

# గ్రూప్ వన్ పరీక్షకు సర్వం సిద్ధం

- 16 పరీక్ష కేంద్రాలు
- 9672 మంది అభ్యర్థులు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి, జూన్ 8 (నిఘా న్యూస్): జిల్లాలో ఆదివారం జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సెంట్ అంతోని పాఠశాల, తార డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఏర్పాటు గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలు అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని తెలిపారు. గ్రూప్ వన్ పరీక్షకు హాజరయ్యు అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు 10 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. అభ్యర్థులు మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ డివైసులు పరీక్షా కేంద్రానికి తీసుకు రావద్దని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు 9672 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాలినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు మొదటి పరీక్ష మధ్యాహ్నం ఒంటిగంటకు రెండవ పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులలో ఒకటి తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడిలోనే నాణ్యమైన విద్య



- పాఠ్యపుస్తకాలు,యూనిఫాంల పంపిణీ
- మండల నోడల్ అధికారి రాజిరెడ్డి

ముస్తాబాద్, జూన్ 8 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు,వసతులు, నాణ్యమైన విద్యా బోధన గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ విద్యార్థుల సంఖ్యను పెంచేలా గ్రామాల్లో బడిబాట ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా నాణ్యమైన విద్యాబోధన అందిస్తారని చదువుకు ఇబ్బంది కలగకుండా అన్ని తరగతుల పాఠ్యపుస్తకాలు సకాలంలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని తల్లిదండ్రులకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు కలగవని వారు పేర్కొన్నారు. గతంలో ఇంగ్లీష్ మీడియం కోసమే ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించే వారని ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం ఉండడం చేత ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ముస్తాబాద్ మండల వనరుల కేంద్రంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, విద్యార్థుల యూనిఫామ్ లు పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాశాఖ నోడల్ అధికారి రాజిరెడ్డి తెలిపారు.ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థులకు నోటు బుక్కులు సైతం పంపిణీ చశామని జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రతిరోజు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పి సిబ్బంది మల్లారపు శ్రీకాంత్ రెడ్డి,తుమ్మ రాజేందర్,రమాదేవి, సిఆర్పిలు దేవరాజు, పర్శరాములు, రాజు, జయంతి, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి టీబి సర్వే.. టీబీ నోడల్ పర్సన్ జయప్రకాశ్



రాజోలి, జూన్ 8 (నిఘా న్యూస్): గత రెండు వారాలుగా దగ్గు, జ్వరము, ఆయాసం, ఆకలి మందగించటం, తలనొప్పి, బరువు తగ్గటం లాంటి లక్షణాలు ఉన్న ప్రతీ ఒక్కరూ తప్పకుండగా టిబి పరీక్షలు చేయించుకోవాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్ చెప్పారు. శనివారం ఆయన రాజోలి మండల పరిధిలోని తుమ్మిల్ల గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఇంటింటికి తిరిగి టిబి సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయనక్షయ వ్యాధి పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగత్రాగేవారు, మత్తు పదార్థాలు త్రాగేవారు, పాన్ పరాగ్ లు, గుట్కా, నశ్యం తదితర వాటిని తీసుకొనే వారు తప్పకుండా టిబి పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు. అనుమానితులు, లక్షణాలు ఉన్న వారు మా ఏ ఎన్ ఎం లను, ఆశా లను గానీ కలిసి వారి దగ్గర ఉన్న స్పూటం కప్ తీసుకుని తెల్లవారు జామున దగ్గు వచ్చినపుడు బాగా గట్టిగా దగ్గి అందులో గళ్ళ వేసి మూత సరిగా పెట్టి, ఆ డబ్బా పైన అడ్రస్ రాసి మా సిబ్బందికి ఇవ్వాలని ఆయన తెలిపారు. ఆశాలు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు గళ్ళ డబ్బాలను తీసుకొనివచ్చిన తరువాత టిబి రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి వాటిని ప్రతీ రోజూ టి హబ్ వాహనంలో గద్వాల్ కు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు. గళ్ళ పరీక్షలో గానీ, ఎక్స్ రే రిపోర్టులో గానీ పాజిటివ్ రిపోర్టు వస్తే టిబి మందులను ఆరు నెలల వరకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ,అందుకుగాను క్షయ వ్యాధి రోగి యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు నంబర్ జీరాక్స్ కాపీ ఇవ్వాలని ఆయన వివరించారు. టిబి మందులతో పాటుగా, పౌష్టిక ఆహారం తీసుకుంటే త్వరగా కోలుకుని, ఆరోగ్యంగా, క్షేమంగా ఉంటారని, టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని టిబి మందులు వాడితే పూర్తిగా తగ్గిపోతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం టిబి రోగికి మందులతో పాటుగా, ప్రతి నెల 500 రూపాయాలు చొప్పున ఆరు నెలల వరకు మూడు వేల రూపాయాలు వారి బ్యాంకు ఖాతాలో జామచేయడం జరుగుతుందని, టిబిని అంతం చేయటానికి అందరి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్ ఆశా లు రాజేశ్వరి రామలక్ష్మి జగన్ మాత వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



పామర్రు, జూన్ 8 (నిఘా న్యూస్): నీటి సమస్యను నియోజకవర్గ మొత్తంలోనూ లేకుండా చేస్తానని పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా భరోసా కల్పించారు. గత ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న తెలుగుదేశం పార్టీ పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మొవ్వ మండలం అవురు పూడి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గమనించిన వర్ల కుమార్ రాజా. కృష్ణా నది నుంచి వచ్చే మంచినీరు నిల్వ ఉంచడానికి సుమారు మూడు వేల లీటర్లు నిల్వ చేయగల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఇదే కాకుండా మొవ్వ మండలంలోనే కాదు, పామర్రు నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అవురిపుడి గ్రామ తెలుగుదేశం నాయకులు గొర్రిపాటి రాజేష్ ఆత్రేయ బాబు బిజెపి పార్టీ మొవ్వ మండల కార్యదర్శి ఓరుగంటి. జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మచిలపట్నం సమస్యలపై ఎమ్మెల్యే కొల్లు ఆరా

### మంచినీటి సమస్యలప అదికారులతో సమీక్ష

మచిలీపట్నం,జూన్8(నిఘా న్యూస్): ఎన్నికైన వెంటనే అలసత్వం ప్రదర్శించక టీడీపీ ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగుతున్నారు. తమ నిజయోజకవర్గంలోని సమస్యలపై అధికారులను కలిసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మచిలీపట్నం ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర రంగంలోకి దిగారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ఆకస్మిక పర్యటనలతో కొల్లు రవీంద్ర అధికారులను హడలెత్తిస్తున్నారు. తొలిగా మచిలీపట్నం హెడ్ వాటర్ వర్క్సులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మచిలీపట్నంలో నెలకొన్న తాగునీటి సమస్యపై అధికారులతో సమీక్షించారు. కుళాయిల ద్వారా మురుగునీరు వస్తుండటంపై ఏఈ సాయిప్రసాద్‌పై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యకు గల కారణాలను మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి విషయంలో అలసత్వం వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

## జగన్ పాలనలో రేషన్ డీలర్లకు నరకం

### డీలర్ల సంఘం అధ్యక్షుడు దివి లీలా మాధవరావు

విజయవాడ,జూన్8(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్లుగా రేషన్ డీలర్లకు వైసీపీ ప్రభుత్వం నరకం చూపించిందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివి లీలా మాధవరావు అన్నారు. నాలుగు దశాబ్దాల రేషన్ డీలర్ల చరిత్రలో ఎప్పుడూ పడని నరకాన్ని జగన్ హయంలో అనుభవించామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడలో నిర్వహించిన జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం నిర్వాహణ దారుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..' నందమూరి తారక రామారావు దగ్గర్నుంచీ ఐదేళ్ల క్రితం వరకూ రేషన్ డీలర్లను ఎంతో గౌరవప్రదంగా చూశారు. కానీ ఐదేళ్ల జగన్ పాలనలో ఎన్నో బాధలు పడ్డాం. ముఖ్యంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరావు మమ్మల్ని ఎంతో అవమానించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో మాకు చాలా ఆనందంగా ఉంది. మాకు న్యాయం చేస్తామంటూ కూటమి మేనిఫెస్టోలో పెట్టడం చాలా సంతోషకరం. డీలర్లలందరికీ పూర్వ వైభవం నెల రోజుల్లోనే వస్తుందని ఆశిస్తున్నాం. గౌరవ వేతనం, కమిషన్, జీవో నెంబరు 5లో ఉన్న సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. అందుకే ఈసారి ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో డీలర్లంతా కూటమి వెంటే ఉండి వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలన్నీ మా ద్వారానే పంపిణీ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని' అని చంద్రబాబుకు మాధవరావు విజ్ఞప్తి చేశారు.

## జగన్, కెసిఆర్‌లకు బుద్ధి చెప్పిన ప్రజలు: వివేక్

తిరుమల,జూన్8(నిఘా న్యూస్): తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్, జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అహంకారంతో విర్రవీగితే ప్రజలు ఇలాగే సమాధానం చెప్తారని ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో మోడీకి సైతం ఆదరణ తగ్గిందని, దానికి ఎన్డీయే కూటమి గెలుపొందని సీట్లే నిదర్శనమన్నారు ఎమ్మెల్యే వివేక్. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో అభ్యర్థులను బెదిరించి గెలవాలని చూసిందని ఆరోపించారు.

# పాకిస్థాన్ ను ఓడిస్తే ప్రపంచకప్ గెలిచినట్లే

## టీమిండియా మాజీ క్రికెటర్

టీ20 ప్రపంచకప్ 2024లో హై ఓల్టేజ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. యావత్ క్రికెట్ ప్రపంచం ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది. మరో 24 గంటల్లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ బిగ్ మ్యాచ్‌కు తెరలేవనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్‌పై సోషల్ మీడియా వేదికగా చాలా హైప్ క్రియేట్ అయ్యింది. పసికూన చేతిలో ఓడిన పాకిస్థాన్ ఏమేరకు భారత్‌కు పోటీనిస్తుందో? అని ఆ దేశ అభిమానులు ఆందోళనకు గురవుతుంటే.. ఐర్లాండ్‌పై విజయంతో టీమిండియా రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉంది. దాయాదుల పోరును ఇరు దేశాల అభిమానులు మైదానంలో జరిగే యుద్ధంగానే భావిస్తారు. గెలుపు, ఓటములను తమ దేశాల ప్రతిష్టగా పరిగణిస్తారు ఈ క్రమంలోనే భారత్-పాక్ మ్యాచ్‌కు ఇంతటి క్రేజ్. ఈ మ్యాచ్ నేపథ్యంలోటీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

పాకిస్థాన్‌పై టీమిండియా సాధించే విజయం ప్రపంచకప్ టైటిల్‌తో సమానమని సిక్సర్ల సిద్ధూ చెప్పుకొచ్చాడు. ఏ దేశం చేతిలో ఓడినా భారత అభిమానులు పెద్దగా పట్టించుకోరని, పాకిస్థాన్ చేతిలో ఓడితే మాత్రం జీర్ణించుకోలేరని, ముఖ్యంగా ప్రపంచకప్‌లో ఆ జట్టుపై విజయాన్నే కోరుకుంటారని తెలిపాడు. ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధూ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'పాకిస్థాన్ చేతిలో ఓటమిని భారత అభిమానులు జీర్ణించుకోలేరు. ఇరు దేశాల మధ్య జరుగుతున్న పోరును యుద్ధంలా భావిస్తారు. ఎవరి చేతిలో ఓడినా పెద్దగా పట్టించుకోరు. కానీ పాక్ చేతిలో ఓటమిని అస్సలు ఒప్పుకోరు. పాకిస్థాన్‌పై విజయం సాధిస్తే ప్రపంచకప్ గెలిచినంత ఆనందపడుతారు. ఇరు దేశాల అభిమానులు ఇలానే ఉంటారు. ఎవరూ కూడా ఓటమిని అంగీకరించరు. గతంలో కంటే ప్రస్తుతం కొంచెం పరిస్థితులు మారాయి. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు లేకపోవడంతో ఇరు జట్లు తరుచుగా తలపడటం లేదు.

ఇరు జట్ల బలబలాలను పరిశీలిస్తే పాకిస్థాన్ కంటే భారత జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. పాకిస్థాన్ వరుసగా ఇంగ్లండ్, అమెరికా చేతిలో పరాజయం పాలైంది. ఇంగ్లండ్ అంటే టెస్ట్ హోదా కలిగిన జట్టు కాబట్టి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ పసికూన యూఎస్ఏ చేతిలో ఓటమి పాకిస్థాన్ బ్యాటింగ్ బలహీనతను బయటపెట్టింది. ఏ జట్టు అయినా ఏ ఒక్కరి వ్యక్తిగత ప్రదర్శనపై ఆధారపడి ఉండలేదు. మరోవైపు టీమిండియా సమతూకంగా కనిపిస్తోంది.'అని నవజ్యోత్ సింగ్ సిద్ధు చెప్పుకొచ్చాడు. టీ20 ప్రపంచకప్‌ల్లో భారత్, పాక్ జట్లు ఇప్పటి వరకు 8 సార్లు తలపడ్డాయి. భారత్ ఏడు సార్లు విజయం సాధించగా... పాకిస్థాన్ ఒకే ఒక్క విజయం సాధించింది. అది కూడా యూఏఈ వేదికగా జరిగిన 2021 టీ20 ప్రపంచకప్‌లో గెలుపొందింది. ఈ ఓటమితో టీమిండియా లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. గత టీ20 ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ అసాధారణ ప్రదర్శనతో పాకిస్థాన్ ఓటమిపాలైంది.








## ఇమాద్ వసీంకు గాయం..

'మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు ఉంది' పాకిస్థాన్ జట్టు పరిస్థితి. టీ20 ప్రపంచకప్ 2024లో పసికూన అమెరికా చేతిలో ఓడి తీవ్ర ఒత్తిడిలో ఉన్న పాకిస్థాన్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. భారత్‌తో మ్యాచ్‌కు ముందు ఆ జట్టు స్టార్ బ్యాటర్ ఇమాద్ వసీం గాయంతో మెగా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. పక్కటెముకల గాయంతో ఇబ్బంది పడుతున్న ఇమాద్ వసీం.. అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్ ఆడలేదు. ఆదివారం న్యూయార్క్ వేదికగా భారత్‌తో జరిగే మ్యాచ్ ఆడేందుకు ఇమాద్ వసీం పెయిన్ కిల్లర్స్, ఇంజెక్షన్స్ తీసుకున్నట్లు పాకిస్థాన్ మీడియా పేర్కొంది. అయితే అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదని, భారత్‌తో మ్యాచ్ అనంతరం అతన్ని స్వదేశం పంపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్టాండ్‌బై ప్లేయర్‌గా ఉన్న మెహ్రాన్ ముంతాజ్ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని, లాహోర్‌లోని ఎన్‌సీఏలో ఫిట్‌నెస్ టెస్ట్ పాసయ్యాడని పాక్ మీడియా పేర్కొంది. ఇమాద్ వసీం స్థానంలో ముంతాజ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఇమాద్ వసీం గైర్హాజరీలో భారత్‌తో మ్యాచ్‌లో సయిమ్ అయూబ్, మహమ్మద్ రిజ్వాన్‌లు ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. అమెరికాతో మ్యాచ్ సందర్భంగా భవిష్యత్తు మ్యాచ్‌ల నేపథ్యంలోనే ఇమాద్ వసీమ్‌ను తుది జట్టులోకి తీసుకోలేదని పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ తెలిపాడు. మిగతా మ్యాచ్‌లకు అతను అందుబాటులోకి వస్తాడని ఆశిస్తున్నామని పేర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్ 2024ను పాకిస్థాన్ ఓటమితో ప్రారంభించింది. పసికూన అమెరికాతో సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో పాకిస్థాన్ తమ సూపర్ -8 అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. సూపర్ -8 చేరాలంటే ఆదివారం భారత్‌తో జరిగే మ్యాచ్‌లో పాక్ గెలవడం తప్పనిసరి. ఈ మ్యాచ్‌లో ఓడితే దాదాపు పాక్ ఈ టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. మరోవైపు ఐర్లాండ్‌పై విజయం సాధించి జోరు మీదున్న టీమిండియా పాక్‌ను ఓడించి తమ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసుకోవాలనుకుంటోంది. బాబర్ ఆజామ్, అబ్రర్ అహ్మద్, ఆజామ్ ఖాన్, ఫకార్ జమాన్, హ్యారీస్ రౌఫ్, ఇఫ్తికర్ అహ్మద్, ఇమాద్ వసీం, మహమ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహమ్మద్ అమీర్, మహమ్మద్ రిజ్వాన్, నసీమ్ షా, సయిామ్ అయుబ్, షాదాబ్ ఖాన్, షాహిన్ షా అఫ్రిది, ఉస్మాన్ ఖాన్.

## మళ్లీ గాయపడిన రోహిత్ శర్మ

టీ20 ప్రపంచకప్- 2024లో ఆసక్తికర పోరుకు మరో 24 గంటల సమయం మాత్రమే ఉంది. ఈ మెగా టోర్నమెంట్ లో భాగంగా రేపు (జూన్ 9) న్యూయర్క్ వేదికగా భారత్- పాకిస్తాన్ జట్లు మధ్య జరగనుంది. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కు ముందు టీమిండియాకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇండియా సారథి రోహిత్ శర్మ మళ్లీ గాయపడ్డాడు. పాకిస్తాన్ తో మ్యాచ్‌కు ముందు నెట్ ప్రాక్టీస్ చేస్తుండగా రోహిత్ బొటన వేలికి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ నువాన్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ కావడంతో అది కాస్తా.. రోహిత్ చేతి వేలికి తగిలింది. వెంటనే వైద్య సిబ్బంది స్టేడియంలోకి పరిగెత్తుకుంటూ వచ్చి హిట్‌మ్యాన్‌కు ప్రథమ చికిత్స అందించారు. కానీ, నొప్పి తగ్గకపోవడంతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ సెషన్స్ మధ్యలోనే నుంచి వెనుదిరిగిపోయాడు. అయితే, రోహిత్ గాయంపై జట్టు యాజమాన్యం గానీ, బీసీసీఐ గానీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనను వెల్లడించలేదు. ఒకవేళ రేపు పాకిస్తాన్ తో జరిగే మ్యాచ్ కు రోహిత్ దూరమైతే టీమిండియాకు గట్టి షాక్ అని చెప్పుకోవాలి. కాగా అంతకు ముందు ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పేసర్ మార్క్ అడైర్ వేసిన ఓ బౌన్సర్ హిట్‌మ్యాన్ మోచేతికి తాకడంతో అతడు నొప్పితో అల్లాడిపోయాడు. ఇక, ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించిన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అనుహ్యంగా మరోసారి గాయపడ్డాడు. కాగా, రోహిత్ రేపు జరిగే మ్యాచ్ ఆడేది అనుమానంగా మారింది.

## పాక్‌తో మ్యాచ్ చాలా ఈజీ..

### రోహిత్ శర్మతో రిషభ్ పంత్!





టీ20 ప్రపంచకప్ 2024లో అసలు సిసలు సమరానికి రంగం సిద్ధమైంది.అనామక జట్లు.. ఏకపక్ష మ్యాచ్‌లతో విసుగు చెందిన క్రికెట్ అభిమానులకు అసలు సిసలు మజా అందించేందుకు హై ఓల్టేజ్ మ్యాచ్ రెడీ అయ్యింది. మరో 24 గంటల్లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ బిగ్ మ్యాచ్‌కు తెరలేవనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్‌పై సోషల్ మీడియా వేదికగా చాలా హైప్ క్రియేట్ అయ్యింది. పసికూన చేతిలో ఓడిన పాకిస్థాన్ ఏమేరకు భారత్‌కు పోటీనిస్తుందో? అని ఆ దేశ అభిమానులు ఆందోళనకు గురవుతుంటే.. ఐర్లాండ్‌పై విజయంతో టీమిండియా రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉంది. దాయాదుల పోరును ఇరు దేశాల అభిమానులు మైదానంలో జరిగే యుద్ధంగానే భావిస్తారు. గెలుపు, ఓటములను తమ దేశాల ప్రతిష్టగా పరిగణిస్తారు. ఈ క్రమంలోనే భారత్-పాక్ మ్యాచ్‌కు ఇంతటి క్రేజ్. ఈ మ్యాచ్ కోసం ఇరు జట్ల ఆటగాళ్లు సన్నదమవుతున్నారు. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ మ్యాచ్ ఇరు దేశాల అభిమానుల భావోద్వేగాలతో ముడిపడి ఉండటంతో కాస్త ఒత్తిడికి గురవుతున్నారు. ఏ జట్టు చేతిలో ఓడినా పట్టించుకోని భారత అభిమానులు పాకిస్థాన్ చేతిలో ఓడితే మాత్రం జీర్ణించుకోలేరు. ఇది భారత ఆటగాళ్లపై అనవసర ఒత్తిడిని తీసుకొస్తుంది. మరోవైపు పసికూన అమెరికా చేతిలో ఓడిన పాకిస్థాన్.. సూపర్-8కు అర్హత సాధించాలంటే భారత్‌తో గెలవడం చాలా కీలకం. దాంతో ఆ జట్టు ఆటగాళ్లపై తీవ్ర ఒత్తిడి ఉంది. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో రిషభ్ పంత్ షేర్ చేసి ఓ పోస్ట్ తీవ్ర చర్చనీయాంశమైంది. ఓవైపు ఇరు జట్లు తమ విజయాల కోసం వ్యూహాలు రచిస్తుండగా.. రిషభ్ పంత్ మాత్రం తమదే సునాయస విజయమని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్.. బిగ్ మ్యాచ్ కోసం సన్నదమవుతున్న పిక్‌ను షేర్ చేసిన రిషభ్ పంత్.. రోహిత్ శర్మను ఉద్దేశించి ఓ పోస్ట్ పెట్టాడు. 'ఈజీ భయ్యా ఈజీ'అని వారి ప్రాక్టీస్‌కు సంబంధించిన ఫొటోకు క్యాప్షన్ ఇచ్చాడు. పాక్‌తో మ్యాచ్ సన్నాహకాల్లో భాగంగా రోహిత్ చేసి సూచనలను ఉద్దేశించిన పంత్ ఈ కామెంట్ చేశాడు. ఐర్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో పంత్ అద్భుతంగా రాణించాడు. తన ట్రేడ్ మార్క్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు. రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ తరఫున బరిలోకి దిగిన పంత్.. తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు.

## నాకమురానాను ఓడించిన ప్రజ్ఞనంద



భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద ఫైనల్‌లో అమెరికా ఆటగాడు హికారు నకమురాను ఓడించాడు. అయినా కానీ ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సెన్ నార్వే చెస్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచాడు. ప్రజ్ఞనంద మూడో స్థానంలో నిలిచి సానుకూలంగా ముగించాడు. ఈ టోర్నమెంట్‌లో 17.5 పాయింట్లతో ముగిసినందుకు కార్ల్‌సెన్ 65,000 డాలర్లు ప్రైజ్ మనీని గెలుపొందాడు. 14.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచిన ప్రగ్నానంద చేతిలో ఓడిపోయినప్పటికీ., నకమురా 15.5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ప్రగ్నానంద ఈ టోర్నమెంట్‌లలో ప్రపంచంలోని మొదటి మూడు ర్యాంక్ ఆటగాళ్లను ఓడించినందుకు సంతోషించవచ్చు. అతను టోర్నమెంట్‌లో అంతకు ముందు క్లాసికల్ టైమ్ కంట్రోల్‌లో కార్ల్‌సెన్, కరువానాను ఓడించాడు. అలాగే నకమురాపై కూడా విజయం సాధించి అతను మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారిని ఓడగొట్టిన మొదటి ఆటగాడిగా నిలిచాడు. నాల్గవ స్థానం చైనాకు చెందిన డింగ్ లిరెన్ ఖాతాలో ఉన్న అలిరెజా ఫిరౌజ్జా 13.5 పాయింట్లతో కైవసం చేసుకున్నాడు. ఇక మహిళల విభాగంలో, స్వదేశానికి చెందిన టింగ్జీ లీ చేతిలో వెంజున్ జు అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది పడలేదు. క్లాసికల్ టైమ్ కంట్రోల్‌లో మూడు విజయాల నుండి వచ్చిన మొత్తంలో చైనీయులు 19 పాయింట్లతో గెలిచారు. అన్నా ముజిచుక్ 16 పాయింట్లతో రెండవ స్థానంలో నినిలిచింది.

# ఉషాకిరణ్‌తో సినీరంగ ప్రవేశం

• దాదాపు 87 చిత్రాల నిర్మాణం • ఎందరో కొత్తవారికి తెర పరిచయం










పాత్రికేయంతో తెలుగు ప్రజలపై చెరగని ముద్ర వేసిన రామోజీ రావు.. సినీరంగంలోనూ ఎన్నో అద్భుతాలు సృష్టించారు. ఉషా కిరణ్ మూవీస్ సంస్థను స్థాపించి, వివిధ భాషల్లో 87 చిత్రాలను నిర్మించి ఎంతోమంది కొత్త నటీనటులను రంగుల పరిశ్రమకు పరిచయం చేశారు. సమున్నత పాత్రికేయ విలువలకు పట్టంగట్టే ఈనాడుకు అనుబంధంగా ప్రారంభమైనదే 'సితార' సినిమా వారపత్రిక. రంగుల లోకంలోని విశేషాలను సమగ్రంగా అందించేలా దాన్ని ప్రారంభించారు. 1976లో ఇది పాఠకుల ముంగిటకు వచ్చింది. కేవలం వార్తలు, కథనాలను అందించేందుకు పరిమితం కాకుండా విలువలున్న చిత్రాల్ని ప్రోత్సహించే దిశగానూ రామోజీ ఆలోచన చేశారు. ఆరోగ్యకరమైన వినోదాన్ని ప్రేక్షకులకు అందించాలనే సదుద్దేశంలో 1983లో రామోజీరావు ఉషాకిరణ్ మూవీస్‌ను ప్రారంభించారు. ఉషాకిరణ్ మూవీస్‌పై నిర్మించిన తొలి సినిమానే సూపర్ హిట్‌గా నిలిచింది. 'ప్రేమలేఖ' నవలను చిత్రంగా మలచాలని భావించారు. ఆ కథను తెరకెక్కించే బాధ్యతను జంధ్యాలకు అప్పగించారు. ఆ సినిమానే 'శ్రీవారికి ప్రేమలేఖ'. ఈ చిత్రం 1984 మార్చిలో ప్రేక్షకుల ముందుకొచ్చి మెప్పు పొందింది. కథలనేవి కల్పనల్లోంచి కాదు.. జీవితాల్లోంచి పుడతాయని ఉషాకిరణ్ మూవీస్ నిరూపించింది. అందుకు ఉదాహరణెళి ఈ సంస్థ నుంచి వచ్చిన నాలుగో చిత్రం 'మయూరి'. ఒక హిందీ పత్రికలో వచ్చిన వార్తను సినిమాగా మలిచి జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించారు. ప్రమాదంలో కాలును పోగొట్టుకొని, కృత్రిమ పాదంతో నాట్యంలో రాణించిన సుధా చంద్రన్ జీవితాన్ని తెరపై ఆవిష్కరించారు. ఆ పాత్రలో సుధా చంద్రన్నే నటించారు. స్ఫూర్తివంతమైన ఆ చిత్రం వచ్చి రెండున్నర దశాబ్దాలు దాటిపోయినా ఉషాకిరణ్ మూవీస్ అనగానే 'మయూరి' తప్పకుండా గుర్తుకొస్తుంది. సినిమా అంటే రెండున్నర గంటలపాటు ఊహాలోకంలో విహరింపజేయడం మాత్రమే కాదని నిరూపించిన చిత్రమిది. మౌనపోరాటం - యథార్థ సంఘటనలను తెరకెక్కించడంలో ఉషాకిరణ్ మూవీస్ కి ఓ ప్రత్యేకత ఉంది. ఒడిశాలో జరిగిన సంఘటన ఆధారంగా 'మౌన పోరాటం' చిత్రాన్ని నిర్మించారు. మగాడి చేతిలో మోసపోయిన ఓ వనిత పోరాటాన్ని ప్రభావశీలంగా తెరపై ఆవిష్కరించారు. 1989లో విడుదలైన ఆ చిత్రం ఎందరినో ఆలోచింపచేసింది.ప్రతిఘటన - ఉషాకిరణ్ మూవీస్ సంస్థ ఏనాడూ కథానాయికనుగానీ, ఏ స్త్రీ పాత్రనుగానీ బలహీనంగా చూపించలేదు. ఆ పాత్రకు ఔచిత్యం, మనో ధైర్యం ఉండేలా తీర్చిదిద్దారు. ఇందుకు 'ప్రతిఘటన' తార్కాణం. సంఘ విద్రోహులతో పోరాడే తెగువ ఉన్న ఓ వనిత గాథను ఆవిష్కరించిన విధానం ప్రేక్షకుల మదిలో చెరిగిపోకుండా ఉంది.ఆ చిత్రంలోని 'ఈ దుర్యోధన...' పాటను ఎవరైనా మరువగలరా? ఆ పాటలోని సాహిత్యాన్ని ఆమోదించేందుకు ముందుగా నిర్మాతకు సంకల్ప బలం కావాలి. అది రామోజీరావుకు ఉంది కాబట్టే రచయిత వేటూరి రాయగలిగారు... దర్శకుడు టి. కృష్ణ అంతే శక్తిమంతంగా చిత్రించగలిగారు.క్రీడా కారిణి అశ్విని నాచప్పను కెమెరా ముందుకు తీసుకొచ్చింది కూడా ఈ సంస్థే. క్రీడా నేపథ్యంలో స్ఫూర్తిదాయక చిత్రాన్ని నిర్మించాలన్న ఆలోచన నుంచి రూపుదిద్దుకున్నదే 'అశ్విని' కథ. ఆ పాత్రకు నిజ జీవితంలో క్రీడాకారిణి అయితే బాగుంటుందన్న ఆలోచనతోనే అశ్విని నాచప్పను ఎంచుకున్నారు. క్రీడలకే పరిమితమైన ఆమె.. కథ నచ్చడంతోపాటు, ఉషాకిరణ్ మూవీస్ విశిష్టతను తెలుసుకుని నటించేందుకు పచ్చజెండా ఊపారు. ఇలా చెబుతూ వెళ్తే ప్రతి చిత్రం వెనక ఓ బలమైన నేపథ్యం, ఓ సంకల్పం ఉంటాయి. 'తేజ', 'మనసు మమత', 'అమ్మ', 'జడ్జిమెంట్', 'పీపుల్స్ ఎన్ కౌంటర్'... అన్నీ నాటి సామాజిక పరిస్థితులకు దర్పణం పట్టినవే. 'చిత్రం', 'నువ్వే కావాలి', 'ఆనందం' వంటి ఘనవిజయాలున్నాయి. 'నచ్చావులే', 'బెట్టింగ్ బంగా రాజు', 'నువ్విలా' లాంటి ప్రేక్షకులను ఉల్లాసపరిచే చిత్రాలు వచ్చాయి. 'నువ్వే కావాలి' సాధించిన వసూళ్లు, సృష్టించిన రికార్డులూ ఆ ఏడాది ఏ మాస్ హీరోకీ తీసిపోనివే. చిన్న చిత్రాల రూపకర్తలకు ధైర్యాన్నిచ్చినవే. కొత్త ట్రెండ్ సృష్టించినవే. కేవలం తెలుగు చిత్రాలకే ఉషాకిరణ్ మూవీస్ పరిమితం కాలేదు. 'నాచే మయూరి', 'ప్రతిఘాత్', చిత్రాలతో బాలీవుడ్‌లోనూ జయకేతనం ఎగరేసింది. కన్నడ, తమిళ, మరాఠీ, ఆంగ్ల భాషల్లో ఇప్పటి వరకూ 87 చిత్రాలు నిర్మించిందీ సంస్థ. తొలి చిత్రం 'శ్రీవారికి ప్రేమలేఖ' నుంచే ప్రేక్షకుల మెప్పుతో పాటు ప్రభుత్వ పురస్కారాలూ వరించాయి. 'కాంచనగంగ', 'మయూరి', 'ప్రతిఘటన', 'తేజ', 'మౌనపోరాటం' లాంటి చిత్రాలకు నంది అవార్డులు దక్కాయి. 'మయూరి'లో నటించిన సుధాచంద్రన్‌కు ఏకంగా జాతీయస్థాయిలో ప్రత్యేక పురస్కారం లభించింది. 'నువ్వే కావాలి' ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా జాతీయస్థాయి అవార్డు అందుకుంది. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా ప్రేక్షకులకు చేరువైన నటీనటులు ఎందరో ఉన్నారు. ప్రతిభ ఉంటే చాలు అవకాశమిచ్చి ప్రోత్సహించారు. శ్రీకాంత్, వినోద్‌కుమార్, చరణ్ రాజ్, యమున, వరుణ్ రాజ్, ఎన్టీఆర్, ఉదయ్ కిరణ్, తరుణ్, రీమాసేన్, శ్రియ, జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్, రిచా పల్లోడ్, మాధవీలత... ఇలా ఎందరో నటులు ఈ సంస్థ ద్వారానే చిత్రసీమకు పరిచయమయ్యారు. గాయనిగా ఉన్న ఎస్. జానకి సంగీత దర్శకురాలైంది కూడా 'మౌనపోరాటం' చిత్రంతోనే. మల్లికార్జున్, ఉష, గోపికా పూర్ణిమ లాంటి గాయనీగాయకులను శ్రోతలకు చేరువ చేసింది కూడా ఈ సంస్థే. సినిమా తీయడం ఒక ఎత్తు. దాన్ని ప్రేక్షకుల ముంగిటకు తీసుకువెళ్లడం మరో ఎత్తు. చిత్ర నిర్మాణంతోపాటే పంపిణీ విభాగానికీ 'మయూరి ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్' ఏర్పాటుతో శ్రీకారం చుట్టారు.








ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీ రావు ఈరోజు తెల్లవారుజామున 4 గంటల 50 నిముషాలకి కన్నుమూశారు. రామోజీ రావు, ఈనాడు దినపత్రికతోపాటు అనేక రంగాల్లో తన వ్యాపార సంస్థలు విస్తరించారు. స్వతహాగా కళాభిమాని అయిన రామోజీ రావు చిన్నతనంలో వాళ్ళ వూరిలో నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొనేవారు. అలాగే రామోజీ రావు మంచి సంగీత ప్రియుడు కూడా. రామోజీ గారికి సినిమాలంటే కూడా ఎంతో ఇష్టం. అతను ఒక సినిమాలో నటించారు కూడా. రామోజీ రావు నటించిన సినిమా పేరు ఏంటో తెలుసా? యు. విశ్వేశ్వర రావు దర్శకత్వంలో వచ్చిన

## ఒకేఒక్క సినిమాలో రామోజీ చిన్న పాత్ర

### మార్పు చిత్రంలో న్యాయమూర్తిగా దర్శనం


'మార్పు' అనే సినిమాలో రామోజీ రావు ఒక అతిధి పాత్రలో కనిపించారు. ఈ సినిమా 1978లో వచ్చింది. ఇందులో రామోజీ రావు న్యాయమూర్తి పాత్ర పోషించారు. రామోజీ రావు నటించింది అతిధి పాత్రలో అయినా, పోస్టర్స్ పై రామోజీ రావు బొమ్మ వేయడం ఆసక్తికరం. సినిమాలంటే ఎంతో ఇష్టమున్న రామోజీరావు ఆ తరువాత ఉషాకిరణ్ మూవీస్ సంస్థని ప్రారంభించి, మొదటి సినిమా 'శ్రీవారి ప్రేమలేఖ' తీశారు. సందేశాత్మక, వినోదాత్మక సినిమాలు మాత్రమే తీయాలన్న సంకల్పంతో ఈ సంస్థని ప్రారంభించి అనేక చిత్రాలు తీశారు రామోజీ రావు. మయూరి అనే ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ఆఫీసును కూడా మొదలుపెట్టి అనేక చిత్రాలను పంపిణీ చేశారు. ఒక్క తెలుగు చిత్రాలే కాకుండా, పరభాషా చిత్రాలను కూడా తన మయూరి డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా పంపిణీ చేశారు. తన సినిమాల ద్వారా కొన్ని వందలమంది కొత్త తారలను, సాంకేతిక



నిపుణులను, కళాకారులను రామోజీ రావు వెండితెరకి పరిచయం చేశారు. అగ్ర నటీమణుల్లో ఒకరైన శ్రియ శరన్ ని రామోజీ రావు పరిచయం చేసిన నటీమణి. 'ఇష్టం' సినిమా ద్వారా శ్రియ శరన్ కథానాయికగా తెలుగు తెరకి పరిచయం అయింది.

## రామోజీ మరణపై రజనీకాంత్ దిగ్భ్రాంతి

**ఈనాడు గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు మృతిపట్ల కోలీవుడ్ నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్ సంతాపం తెలిపారు. నా గురువు, శ్రేయోభిలాషి అయిన రామోజీ రావు గారి మరణవార్త విని నేను చాలా బాధపడ్డాను. జర్నలిజం, సినిమా, రాజకీయాల్లో గొప్ప కింగ్‌మేకర్‌గా చరిత్ర సృష్టించిన వ్యక్తి. అతను నా జీవితంలో నాకు మార్గదర్శకుడు ప్రేరణ కలిగించిన వ్యక్తి. అతని ఆత్మకు శాంతి కలుగుగాక అంటూ రజనీకాంత్ రాసుకోచ్చాడు.**



## బిఆర్ఎస్ పై అవిశ్వాసాన్ని
# అడ్డుకుంటున్న కాంగ్రెస్

- బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ కు అండగా నిలిచిన కాంగ్రెస్ సీనియర్ నేత..?
- మల్లారెడ్డి వర్గం నేతపై ఎందుకంత ప్రేమ
- మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారిన వైనం




**మేడ్చల్, జూన్ 8 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాసం జరగకుండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పరోక్షంగా అడ్డుకుంటున్నట్లు మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ శ్రేణుల్లో గుసగుసలు విన పడుతున్నాయి. అయితే గత నెలలో మేడ్చల్ మునిసిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించుకున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అవిశ్వాసం ప్రవేశపెట్టాలని వారి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కాగా జూన్ 7న అవిశ్వాస తీర్మానం జరగనున్నట్లు పలు వార్తలొచ్చాయి. అయితే మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త మర్రి నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డితో చర్చలు జరిపి తన సతీమణిపై అవిశ్వాసం పెట్టకుండా చూడాలని కొంత డబ్బు ఆయనకు ముట్ట చెప్పినట్లు హస్తం పార్టీ నేతలు మాట్లాడుకుంటున్నారు. అవిశ్వాసం పెట్టేందుకు పూర్తి కోరం ఉన్నప్పటికీ మేడ్చల్ మున్సిపాలిటీలో అవిశ్వాసం పెట్టకుండా ఆ సీనియర్ నేత పరోక్షంగా అడ్డుకోవడంతో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పైకి చిర్రు బుర్రులాడుకున్నా వెనుక వారిద్దరూ ఒక్కటేనని ఓ వర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారు. అవిశ్వాసం జరిగితే కాంగ్రెస్ పార్టీ నాయకుడి సతీమణి బీసీ కౌన్సిలర్, చైర్ పర్సన్ అవుతుందనే ఉద్దేశంతోనే అవిశ్వాసాన్ని అడ్డుకుంటున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ కోసం రెండు దశాబ్దాలకు పైగా కష్టపడుతూ పార్టీలు మారకుండా ఉన్న ఆ నేతకు అన్యాయం జరుగుతుందనే చెప్పాలి. మేడ్చల్ మున్సిపాలిటీలో అవిశ్వాసం జరుగుతుందా లేదా అన్నదానిపై వేచి చూడాల్సిందే.

# బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి



### టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగార్జునసాగర్, జూన్ 8 (నిఘా న్యూస్):** బౌద్ధ టూరిజం సర్క్యూట్ లో తెలంగాణ రాష్ట్రంలోని బుద్ధ వనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం నాడు స్థానిక శాసనస భ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టూరిజం ప్రమోషన్ లో భాగంగా నాగార్జున సాగర్లోని బుద్ధవనంను సందర్శిం చాం అన్నారు. బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జున సాగర్లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రంగా బుద్ధవనాన్ని గొప్పగా నిర్మించారనీ, ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధవనంను పర్యాటక, ఆధ్యాత్మిక గమ్యానికి కేంద్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం యువతపై ఉంది అని పిలుపు నిచ్చారు. నాగార్జున సాగర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అని ఆ దిశగా నూతన ప్రతిపాదనలు చేపట్ట బోతున్నామని తెలిపారు. దానిలో భాగంగా ట్రెక్కింగ్, చిల్డ్రన్స్ ప్లే గేమ్స్ లతో ఆహ్లాదకరమైన పర్యాటక వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామ న్నారు. తెలంగాణ రాష్ట్రం నాగార్జునసాగర్ లోని బుద్ధవనం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సందర్శించాల్సిన బౌద్ధ సంప్రదాయ వారసత్వ ఆధ్యాత్మిక కేంద్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ జడ్పి చైర్మన్ కర్నాటి లింగారెడ్డి నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ పర్యాటక అభివృద్ధి సంస్థ జిఎం ఉపేందర్ రెడ్డి హోటల్స్ జిఎం నాదన్ జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ విజయ విహార్ మేనేజర్ కిరణ్ లాంచ్ మేనేజర్ హరి మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ సిఐ బిసన్న ఎస్సై సంపత్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తో మారుతున్న జీవితాలు

### రాజి మార్గంలో పలు కేసులకు పరిష్కారం



**మధిర, జూన్ 8(నిఘా న్యూస్):** లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని మధిర కోర్టు ప్రధాన న్యాయమూర్తి టి.కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన లోక్ అదాలత్‌లో కార్తీక్ రెడ్డి మాట్లాడారు. రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కేసులను రాజీ కుదుర్చు కుని విలువైన డబ్బు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్ లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎక్సైజ్ కేసులతో సహా 174 కేసులుపరిష్కారం కాగా 1,06,370 రూపాయలు జరిమానా విధించారు. అలాగే అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 76 కేసులు పరిష్కారం కాగా 1,02,100 రూపాయలు జరిమానా విధించారు. ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కోర్టులో 681 కేసులు పరిష్కారం కాగా 35,700 రూపాయలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం. అబ్రహం, కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఎన్.నాగలక్ష్మి, జె.భద్రయ్యబార్ అధ్యక్షులు బి.పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చింతల గోపాల్, ఎన్.జనార్దన్ రావు, పల్ల పోతుల కృష్ణారావు, టీ.వెంకట్రావు, కె.విజయ్ కుమార్, ఎంసతీష్, జే.రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా ఎక్సైజ్ అధికారులు, పోలీస్ సిబ్బంది,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాపురంలో టేబుల్ టెన్నిస్ పోటీలు






**పెద్దాపురం, జూన్ 8 (నిఘా న్యూస్):** పెద్దాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ 2024అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్,ప్రకాష్ సినర్జీ స్కూల్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్ లాంచనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# 22 కోట్లు మంజూరైనా... ప్రారంభం కానీ
# పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణ పనులు

### అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి, జూన్ 8 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని త్వరగా కాపాడాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల భవనం పునర్నిర్మాణానికి 8 నెలల క్రితం ప్రభుత్వం రూ.22 కోట్లు మంజూరు చేసిన పనులు ప్రారంభం కాలేదని ఆయన అన్నారు. శుక్రవారం కురిసిన వర్షానికి కళాశాల మైదానమంతా నీటితో మునిగి పోయిందని, పట్టణ ప్రజలు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తారని, వర్షపు నీరు నిలువడంతో ఆటంకం ఏర్పడిందని చెప్పారు. కళాశాల భవనం నిర్మాణం పనులు చేపట్టక పోవడంతో భవనానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొన్నదని వివరించారు. ప్రాంగణంలో అవసరం లేకున్నా చెట్లను నరికి రోడ్డును ఎత్తు పెంచి సిసి రోడ్లు వేయడంతో వర్షపు నీరు మైదానంలో ఆగుతుందని, దీనికంతటికీ కారణం ఓ ప్రజా ప్రతినిదేనని ఆయన మండిపడ్డారు. గతంలో ఎంత వర్షం పడిన కళాశాల ప్రాంగణంలో చినుకు నీరు కూడా నిలవకుండా ఉండేదని కానీ ఓ ప్రజా ప్రతినిధి మట్టి దందా చేస్తూ రోడ్డును పైకి ఎత్తి సిసి రోడ్డు వేయడంతో నీరు నిలిచిందని ఆయన ఆరోపించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వెంటనే స్పందించి భవనం నిర్మాణం పనులను ప్రారంభించేందుకు టెండర్లు పిలవాలని, కళాశాల ప్రాంగణంలో నీరు నిలువ లేకుండా చేసి ప్రజలకు అసౌకర్యం కాకుండా చూడాలని సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.

## సముద్రాన్ని కాపాడుకోవాలి




**విశాఖపట్నం, జూన్ 8(నిఘా న్యూస్):** మన సముద్రం మన వాతావరణం కోసం కృషి చేయాలని యాక్షన్ ఎయిడెడ్ సంస్థ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి కోరారు. శనివారం ఫిషింగ్ హార్బర్ చేరువలో ఉన్న జాలరి పేటలో ప్రపంచ సముద్రాల దినోత్సవం కార్యక్రమం సందర్భంగా మత్స్యకారుల సాధికారత శీతోష్ణ స్థితి పర్యావరణాన్ని బలపరచడం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది పొడవునా ప్రపంచ వ్యాప్తంగా మహాసముద్రాలను కాపాడుకో వాల్సిన రోజులేనని గుర్తు చేశారు.

## వసూళ్లే ధ్యేయం బాధ్యతలు మరచిన వైనం

- జాడ లేని పంచాయతీ కార్యదర్శి
- ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియదు
- వార్త రాస్తే బెదిరింపులు లిఇప్పటివరకు
- స్పందించని పంచాయతీ కార్యదర్శి



**లోకేశ్వరం, జూన్ 8 (నిఘా న్యూస్):** మండలంలోని కనకాపూర్ గ్రామంలో పన్నులు వసూలు చేస్తున్నారు. కానీ సరైన సమయానికి నీళ్లు వీధి దీపాలు చెత్త సేకరణ డ్రైనేజ్ శుభ్రపరచడం లేక కంపు కొడుతున్న వీధులు సరైన సమయానికి నిర్వహించడం లేదు. ఇల్లు శుభ్ర పరచుకొని వ్యక్తి గ్రామాన్ని ఏం శుభ్రపరుస్తారు గ్రామపంచాయతీ ముందు ఇనుకుడు గుంత నిర్మించడానికి తెచ్చిన మెటీరియల్ గత ఆరు నెలలుగా అలాగే ఉంది కానీ ఇనుకుడు గుంత నిర్మించలేదు వీధి దీపాలు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు మూడు రోజులకు ఒకసారి చెత్త సేకరిస్తే రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మా గ్రామంలో సమస్యలను తీర్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నీట్ పేపర్ లీక్ అవ్వలేదు



**న్యూఢిల్లీ, జూన్ 8 (నిఘా న్యూస్):** నీట్ పరీక్ష పేపర్ లీక్ అవ్వలేదని ఎన్ టి ఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ పునరుద్ఘాటించారు. పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయనే ప్రచారం నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు కేంద్రాల్లో కొందరికి ప్రశ్నాపత్రాలు తప్పుగా పంపిణీ చేసినట్లు గుర్తించామన్నారు. అభ్యర్థుల గ్రేస్ మార్కులు అర్హతను ప్రభావితం చేయలేదని వివరించారు. దీనిపై ప్యానెల్ సమీక్ష నిర్వహిస్తోందని, వారం రోజుల్లో నివేదిక వస్తుందన్నారు.

## కోర్టు కేసుల్లో రాజీయే రాజ మార్గము

### జడ్జి ఎన్.వెంకట సచిన్ రెడ్డి




**ధర్మపురి, జూన్ 8(నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నంది మేడారంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ఎన్.వెంకట సచిన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కోర్టు కేసుల సత్వర పరిష్కారంపై కక్షిదారులకు అవగాహన కల్పించారు. కోర్టు కేసుల్లో రాజీ పడటమే రాజ మార్గమని, తద్వారా ఆర్థిక, మానసిక ఉపశమనం కలుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం ద్వారా కక్షిదారులకు డబ్బు, సమయం వృధా కాకుండా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారా అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం, వైస్ ప్రెసిడెంట్ బొట్ల లక్ష్మీనర్సయ్య, జాయింట్ సెక్రటరీ నూనె సత్యనారాయణ, ట్రెజరర్ వేంపల్లి ప్రకాష్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ భీమారపు సంపత్ కుమార్, లోక్ అదాలత్ మెంబర్ ఈదుల ప్రదీప్ రెడ్డి, సీనియర్ న్యాయవాది గడ్డం లింగారెడ్డి సరిత, రజిత, సూపరిండెంట్ కొమురయ్య, సందీప్ కుమార్, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## నీట్ ఎంట్రెన్స్‌లో ఆరోపణలపై నిగ్గు తేల్చాలి

- 67 మంది విద్యార్థులకు వందకు 100 శాతం మార్కులపై అనుమానాలు
- బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు



**మల్కాజ్గిరి, జూన్ 8 (నిఘా న్యూస్):** వైద్య కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షల్లో కాపీయింగ్ జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్, బీడీఎస్, బిఏఎంఎస్, బియుఎంఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో చేరేందుకు గత నెల ఐదున జరిగిన నీట్ ఎంట్రెన్స్ లో అక్కడక్కడ కాపీయింగ్ జరిగిందన్న అనుమానాలు వస్తున్నాయని గత సంవత్సరం 720 మార్కులకు 720 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధిస్తే ఈసారి 67 మంది విద్యార్థులకు వందకు 100 శాతం మార్కులు రావడం పట్ల విద్యాలయ విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వీటి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుచున్నాము. నిజమని తేలితే నిందితులను కఠినంగా శిక్షించాలని విక్రమ్ గౌడ్ డిమాండ్ చేశారు.

# బీసీ ముసుగులో జడ్పిటిసి గీకురు రాజకీయం

### బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపల్లి



**చిగురుమామిడి, జూన్ 8 (నిఘాన్యూస్):** చిగురుమామిడి జడ్పీటీసీ గీకురు రవీందర్ కు కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లేనందు వల్లనే, బీసీ సంక్షేమ సంఘం ముసుగుతో రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతున్నాడని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. బీసీల న్యాయమైన డిమాండ్స్, హక్కుల గురించి, బీసీ సంఘం నుండి మాట్లాడాలి కానీ బీసీ కండువా కప్పుకొని రవీందర్ తన స్థాయికి మించి అనవసరమైన విషయాలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల రిజర్వేషన్ నాలుగు శాతం తగ్గించి, మైనారిటీలకు కేటాయిస్తా మంటే, కనీసం నోరు తెరువని గీకురు రవీందర్ బీసీల గురించి మాట్లాడ్డం విడ్డూరంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, ఓబీసీ మోర్చ మండలాధ్యక్షులు గర్దాస్ సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఓబీసీ మోర్చ మండల ఉపాధ్యక్షులు గట్టు ఎల్లయ్య, మండల కార్యదర్శి నడిగోట్టు కిరణ్, నాయకులు బుజ్జన్న, పెండ్యాల రాజేందర్, నిమ్మ రమాకాంత్ రెడ్డి,నరేందర్ రెడ్డి, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com